# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 394 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శుక్రవారం.13.06.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి





## అందరికీ గుడ్ న్యూస్.


### అమ్మలకు అభినందనలు, విద్యార్థులకు శుభాకాంక్షలు.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 12**

విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా అమ్మలకు అభినందనలు, విద్యార్థులకు శుభాకాంక్షలు. అందరికీ గుడ్ న్యూస్. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకుంటున్న శుభ సందర్భంలో మహిళా మణులకు కానుకగా తల్లికి వందనం పథకం అమలుకు శ్రీకారం చుడుతున్నాం. సూపర్ సిక్స్‌లో ముఖ్యమైన హామీ అమలు చేస్తూ సీఎం గారు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం చాలా సంతోషం. చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అందరికీ 'తల్లికి వందనం' పథకం అందుతుంది. 67,27,164 మంది విద్యార్థులకు ఈ పథకం కింద, తల్లుల ఖాతాల్లో రూ. 8745 కోట్లు ప్రభుత్వం జమ చేయనుంది. 1వ తరగతిలో అడ్మిషన్ పొందే పిల్లలు, ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో చేరే విద్యార్థులకు కూడా తల్లికి వందనం ఇస్తాం. సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం-2 పథకాలు అమలు చేసిన మా కూటమి ప్రభుత్వం, తల్లికి వందనం అమలుతో ముఖ్యమైన మరో హామీ నెరవేర్చింది.

## కాళేశ్వరం ప్రాజెక్టు ఇంజినీర్ కు కళ్లు చెదిరే ఆస్తులు.




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 12**

పదవిని అడ్డం పెట్టుకుని వందల కోట్లు కూడబెట్టిన నూనె శ్రీధర్ విల్లాలు, ఫ్లాట్లు, వాణిజ్య భవనాలతో పాటు 16 ఎకరాల వ్యవసాయ భూమి ఏసీబీ సోదాల్లో భారీగా అక్రమాస్తులు, అరెస్టు చేసిన అధికారులు కాళేశ్వరం ప్రాజెక్టు పనులను పర్యవేక్షించిన అధికారి, నీటిపారుదల శాఖ ఈఈ నూనె శ్రీధర్ కళ్లు చెదిరే ఆస్తులు కూడబెట్టారు. ఆయన ఇళ్లు, కార్యాలయాలపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు బుధవారం నిర్వహించిన సోదాల్లో భారీగా అక్రమాస్తులు బయటపడ్డాయి. శ్రీధర్ నివాసంతో పాటు ఆయన బంధువుల ఇళ్లలో ఏకకాలంలో జరిపిన తనిఖీల్లో వందల కోట్ల రూపాయల విలువైన ఆస్తులు గుర్తించినట్లు ఏసీబీ వర్గాలు వెల్లడించాయి. హైదరాబాద్‌లోని తెల్లాపూర్‌లో ఒక విల్లా, షేక్‌పేటలో ఫ్లాట్, అమీర్‌పేటలో వాణిజ్య భవనంతో పాటు కరీంనగర్‌లో మూడు ఓపెన్ ప్లాట్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. హైదరాబాద్, కరీంనగర్, వరంగల్ నగరాల్లో 3 ఇండిపెండెంట్ ఇళ్లు, 16 ఎకరాల వ్యవసాయ భూమి, వివిధ ప్రాంతాల్లో మరో 19 ఓపెన్ ప్లాట్లు శ్రీధర్ పేరు మీద ఉన్నట్లు తేలింది. వీటితో పాటు రెండు కార్లు, పెద్ద మొత్తంలో బంగారు ఆభరణాలు, బ్యాంకు ఖాతాల్లో భారీగా నగదు నిల్వలు కూడా ఏసీబీ అధికారులు కనుగొన్నారు. ఈ ఆస్తుల బహిరంగ మార్కెట్ విలువ వందల కోట్లలో ఉంటుందని ఏసీబీ ప్రాథమికంగా అంచనా వేస్తోంది. నూనె శ్రీధర్ ప్రస్తుతం ఎస్ఆర్ఎస్పీ డివిజన్-8లో ఈఈగా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో కాళేశ్వరం ప్రాజెక్టులో 6, 7, 8 ప్యాకేజీల పనులను ఆయన పర్యవేక్షించారు. అంతేకాకుండా, ప్రస్తుతం ఇరిగేషన్ ఇంజినీర్ల సంఘం అధ్యక్షుడిగా కూడా వ్యవహరిస్తున్నారు. తన పదవిని అడ్డం పెట్టుకుని శ్రీధర్ భారీగా అక్రమాస్తులు కూడబెట్టినట్లు ఏసీబీ అధికారులు నిర్ధారించారు. ఆయనపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. అనంతరం నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు. మరికొన్ని ప్రాంతాల్లో కూడా సోదాలు కొనసాగించాల్సి ఉందని ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ ఘటన నీటిపారుదల శాఖలో కలకలం రేపింది.

## సీఎం రేవంత్‌పై కేసు విచారణ నిలిపివేత



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

హైదరాబాద్ : బీజేపీ పరువు ప్రతిష్టలు దెబ్బతీసేలా గతేడాది మే 4న కొత్తగూడెంలో జరిగిన జన జాతరలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారంటూ బీజేపీ పెట్టిన కేసు విచారణను హైకోర్టు నిలిపేసింది. ఈ మేరకు గురువారం జస్టిస్ కె.లక్ష్మణ్ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. కౌంటరు దాఖలు చేయాలంటూ ఫిర్యాదుదారు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లును ఆదేశించారు. విచారణను ఈనెల 23కు వాయిదా వేశారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు రద్దవుతాయని రేవంత్ ఆరోపణల వల్ల తమ పార్టీ పరువు ప్రతిష్టలు దెబ్బతిన్నా యంటూ కాసం వెంకటేశ్వర్లు నాంపల్లి ప్రత్యేక కోర్టులో ప్రయివేటు ఫిర్యాదు చేశారు.

## నూతన మినిస్టర్ క్వార్టర్స్‌లో గృహప్రవేశం చేసిన మంత్రివర్యులు.వాకిటి శ్రీహరి దంపతులు



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ0 తెలంగాణ రాష్ట్ర పశువర్ధక మరియు క్రీడలు మరియు యువజన శాఖల మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి హైదరాబాదులోని మినిస్టర్స్ క్వాటర్స్ లో ప్రభుత్వం కేటాయించిన ఇంటి నెంబర్ 1 లో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి మరియు లలితమ్మ ఆధ్వర్యంలో తెల్లవారుజామున 5 గంటల 46 నిమిషాలకు నూతన గృహప్రవేశం చేయగా అనంతరం హెూమం, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు కార్యకర్తలు ముఖ్యులు పాల్గొన్నారు.

## కొత్త మంత్రులు వివేక్, లక్ష్మణ్, శ్రీహరికి శాఖలు ఖరారు చేసిన సీఎం రేవంత్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 12**

తెలంగాణలో కొత్తగా నియమితులైన ముగ్గురు మంత్రులకు శాఖల కేటాయింపు అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ బాధ్యతలు గడ్డం వివేక్‌కు కార్మిక, మైనింగ్ శాఖల అప్పగింత వాకిటి శ్రీహరికి క్రీడలు, యువజన సర్వీసులు, పశుసంవర్ధక శాఖలు ముఖ్యమంత్రి వద్ద ఉన్న శాఖలనే కొత్త మంత్రులకు కేటాయింపుమంత్రివర్గంలో 15కు చేరిన సభ్యుల సంఖ్య తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన ముగ్గురు నూతన మంత్రులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం శాఖలను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కేటాయించిన శాఖల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖల బాధ్యతలు అప్పగించారు. గడ్డం వివేక్‌కు కార్మిక శాఖతో పాటు గనులు, భూగర్భ వనరుల శాఖలను కేటాయించారు. వాకిటి శ్రీహరికి క్రీడలు, యువజన సర్వీసులు, పశుసంవర్ధక శాఖల బాధ్యతలను ముఖ్యమంత్రి అప్పగించారు. ఈ తాజా విస్తరణతో తెలంగాణ క్యాబినెట్‌లోని మంత్రుల సంఖ్య 15కు చేరింది. ప్రస్తుతం ఉన్న మంత్రుల శాఖలలో ఎలాంటి మార్పులు చేయకుండా, ముఖ్యమంత్రి తన వద్ద ఉన్న శాఖలనే కొత్తగా నియమితులైన మంత్రులకు కేటాయించడం గమనార్హం.

## అహ్మదాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి టేకాఫ్ అయిన ఎయిర్ ఇండియా విమానం కొన్ని సెకన్లకే కుప్పకూలింది. ఈ ప్రమాదంలో 200 మందికిపైగా ప్రయాణికులు మరణించినట్లు వార్త కథనాలు వెలువడుతోన్నాయి

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 12**



గాంధీనగర్ జూన్ 12 గుజరాత్‌లోని అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి లండన్‌కు బయలుదేరిన విమానం.. టేకాఫ్ అయిన కొన్ని సెకన్లకే కుప్పకూలింది. ఈ ప్రమాద ఘటనలో 200 మందికి పైగా ప్రయాణికులు మరణించారని సమాచారం. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. అయితే ఈ విమానంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపాని సైతం ఉన్నట్లు వార్తలు వెలువడుతోన్నాయి. మరోవైపు ప్రమాద ఘటన స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతోన్నాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఈ ప్రమాదం జరిగిన విమానంలో మొత్తం 232 మంది ప్రయాణికులతోపాటు విమాన సిబ్బంది ఉన్నారు. మరోవైపు ఈ ప్రమాద ఘటన వెనుక కుట్ర ఏమైనా దాగి ఉందా అనే కోణంలో నిఘా వర్గాలు విచారణ జరుపుతోన్నాయి. విజయ్ రూపాని కుమార్తె లండన్‌లో నివసిస్తున్నారు. ఆమెను కలిసేందుకు గురువారం ఉదయం విజయ్ రూపాని.. ఈ విమానంలో లండన్‌కు బయలుదేరినట్లు ఆయన కుటుంబ సభ్యులు వెల్లడించారు.

## 50 నిమిషాలు18 ప్రశ్నలు కాళేశ్వరం కమిషన్ కేసీఆర్?ను ఏం అడిగింది? ఆయన ఏం చెప్పారు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 12**




ఆ నిర్ణయాలన్నీ ఇంజనీర్లవే!

బ్యారేజీల లొకేషన్ల మార్పు, నీటి నిల్వపై డెసిషన్స్ వాళ్లే తీసుకున్నరు: కేసీఆర్

టెక్నికల్ అంశాలతో నాకు సంబంధం లేదు

కాళేశ్వరం నిర్మాణంపైనే మేం నిర్ణయం తీసుకున్నం

ప్రాజెక్టుకు సంబంధించి ప్రతి దానికీ కేబినెట్ ఆమోదం ఉన్నదని వెల్లడి

'విట్నెస్ 115'గా కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరు

ఆరోగ్యం బాగోలేదని చెప్పడంతో ఇన్‌సైడ్ విచారణకు అనుమతి.. వన్ టు వన్‌గా కొనసాగిన ఎంక్వైరీ

కాళేశ్వరంపై పీపీటీని కమిషన్‌కు అందజేసిన బీఆర్ఎస్ చీఫ్

హైదరాబాద్,కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీల లొకేషన్ల మార్పు, బ్యారేజీలలో నీళ్లు నింపడం సహా ఇతర టెక్నికల్ అంశాలకు సంబంధించిన నిర్ణయాలన్నీ ఇంజనీర్లే తీసుకున్నారని కాళేశ్వరం కమిషన్ ముందు బీఆర్ఎస్ చీఫ్, మాజీ సీఎం కేసీఆర్ చెప్పినట్టు తెలిసింది. కాళేశ్వరం నిర్మించాలని ప్రభుత్వమే నిర్ణయం తీసుకున్నదని, దీనికి సంబంధించి ప్రతి నిర్ణయానికీ కేబినెట్ ఆమోదం ఉన్నదని.. అయితే ప్రాజెక్టుకు సంబంధించిన టెక్నికల్‌అంశాలతో తనకు ఎలాంటి సంబంధం లేదని, అది ఇంజనీర్ల బాధ్యత అని ఆయన పేర్కొన్నట్టు సమాచారం. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో నీళ్లు నింపాలని తాను ఎవరినీ ఆదేశించలేదని, అది పూర్తిగా సాంకేతికపరమైన అంశమైనందున ఇంజనీర్లు చూసుకుంటారని అన్నట్టు తెలిసింది.

బ్యారేజీలు, పంప్‌హౌస్‌లలో ఏ లెవెల్‌లో ఎన్ని నీళు ుంటాయి? ఎంత స్టోర్‌చేయాలి? ఎన్ని ఎత్తిపోయాలనేది ఇంజనీర్లే చూసుకుంటారు. ఇందులో రాజకీయ నాయకులకు ఎలాంటి సంబంధం ఉండదు" అని పేర్కొన్నట్టు సమాచారం. బుధవారం 'విట్నెస్115'గా కాళేశ్వరం జ్యుడీషియల్ కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరయ్యారు. ఓపెన్ కోర్టులో కాకుండా.. కేసీఆర్‌ను కమిషన్చైర్మన్పీసీ ఘోష్ వన్టు వన్ విచారణ చేశారు. ఈ సందర్భంగా కమిషన్‌అడిగిన ప్రశ్నలకు కేసీఆర్సావధానంగా సమాధానం ఇచ్చినట్టు తెలిసింది. కాళేశ్వరం భారీ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాబట్టి.. దాని నిర్మాణంపై తామే నిర్ణయం తీసుకున్నామని, కానీ ప్రాజెక్టులో టెక్నికల్ అంశాలన్నింటిపైనా వందకు వందశాతం ఇంజినీర్లే నిర్ణయాలు తీసుకున్నారని ఆయన వెల్లడించినట్టు సమాచారం. విశ్వసనీయ సమాచారం ప్రకారం కమిషన్ అడిగిన ప్రశ్నలకు కేసీఆర్ సమాధానాలు ఇవీ

కమిషన్: బ్యారేజీల లొకేషన్ల మార్పు నిర్ణయం ఎవరిది?

కేసీఆర్: బ్యారేజీల లొకేషన్ల మార్పు పూర్తిగా టెక్నికల్ అంశం. అది కూడా ఇంజనీర్లే చూసుకుంటారు. టెక్నికల్ రిపోర్టులు, వ్యాప్కోస్ నివేదిక ఆధారంగా బ్యారేజీల స్థలాలు మార్చారు. ఇలాంటి విషయాల్లో రాజకీయ నిర్ణయాలేవీ ఉండవు.

కమిషన్: కాళేశ్వరం కార్పొరేషన్‌ను ఎందుకు ఏర్పాటుచేయాల్సి వచ్చింది?

కేసీఆర్: కొత్తగా ఏర్పడిన తెలంగాణలో నీళ్ల కోసం కొత్త ప్రాజెక్టులు కట్టాల్సిన పరిస్థితి వచ్చింది. వాటికి నిధుల కొరత ఉండడంతో రుణ సమీకరణ కోసం కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏర్పడింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఆదాయం సమకూరేదాకా.. రుణాల చెల్లింపులకు సంబంధించి ప్రభుత్వం బాధ్యత తీసుకున్నది. వాస్తవానికి రుణాలు ఇచ్చిన సంస్థలు కూడా ప్రభుత్వ పూచీకత్తు కోసం అడిగాయి. అందువల్లే ఆ రుణాలకు ప్రభుత్వం గ్యారంటీలు ఇచ్చింది.

కమిషన్: కాళేశ్వరం ప్రాజెక్టు, ఆ ప్రాజెక్టులోని బ్యారేజీల నిర్మాణానికి కేబినెట్‌ఆమోదం ఉందా?

కేసీఆర్: కాళేశ్వరం ప్రాజెక్టులోని ప్రతి విషయానికీ కేబినెట్ ఆమోదం ఉంది. ప్రతి అంశాన్నీ కేబినెట్‌లో చర్చించి ఆమోదం తెలిపాం.

కమిషన్: 2017 డిసెంబర్9న ప్రాజెక్టుపై రివ్యూ మీటింగ్జరిగింది కదా.. ఆ మీటింగ్మినిట్స్ఉన్నాయా?

కేసీఆర్: మీటింగ్మినిట్స్‌లో అన్ని అంశాలు ఉన్నాయి. అందులో పేర్కొన్నవన్నీ నిజమే. బ్యారేజీల నిర్మాణానికి సంబంధించి టెండర్ల ప్రక్రియకు సంబంధించిన అంశాలన్నింటినీ సంబంధిత శాఖ అధికారులే చూసుకున్నారు. ప్రాజెక్ట్ డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్ అయిపోయాక.. ఆపరేషన్ అండ్మెయింటెనెన్స్(ఓఅండ్ ఎం) కోసం 2020 డిసెంబర్28న జీవో 45ను జారీ చేశాం. అందుకు రూ.280 కోట్లు విడుదల చేశాం. బ్యారేజీల నిర్మాణం తర్వాత ఓఅండ్ ఎంను పక్కాగా చేశాం. బ్యారేజీ వద్ద ఈఈ స్థాయి అధికారిని నియమించాం.

కమిషన్ కాళేశ్వరానికి కేంద్ర ప్రభుత్వం నుంచి అన్ని అనుమతులు ఉన్నాయా? ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చాల్సి వచ్చింది?

కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నుంచి అన్ని అనుమతులు ఉన్నాయి. ప్రాజెక్టు కోసం 11 క్లియరెన్సులను కేంద్రం నుంచి తీసుకున్నాం. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదని సెంట్రల్ వాటర్కమిషన్ చెప్పింది. దీంతో వ్యాప్కోస్, సీడబ్ల్యూసీ సూచనల మేరకే నీటి సోర్సును మేడిగడ్డకు మార్చాం. బ్యారేజీని షిఫ్ట్ చేయడానికి ముందు మూడు బ్యారేజీల స్థలాల్లో ఆకాశం నుంచి హెలికాప్టర్ ద్వారా లైడార్సర్వే చేశాం. అందుకు కేంద్ర ప్రభుత్వ అనుమతి కోసం ప్రధానికి నేనే స్వయంగా లేఖ రాశాను. తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్ల ఎత్తుతో బ్యారేజీని నిర్మించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం ససేమిరా అంది. 148 మీటర్లకే ఒప్పుకుంటామని స్పష్టం చేసింది. దాంతో పాటు మహారాష్ట్రవైపు వన్యప్రాణి సంరక్షణ కేంద్రం కూడా ఉండడంతో తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ ముందుకు సాగలేదు. ఇక, తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లి వరకు ఓపెన్కెనాల్నిర్మాణానికి సంబంధించి.. అక్కడ బొగ్గు బ్లాకులు ఉండడంతో సాధ్యపడలేదు. దీంతోపాటు (మిగతా 2లో)

# జ్ఞాన సంగమ పాఠశాలలో పాఠశాల పునఃప్రారంభోత్సవం



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. కృష్ణ మండలం. జూన్ 12శ్రీ జ్ఞాన సంగమ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ 12.06.2025 న తిరిగి పునఃప్రారంభమై, నూతన విద్యా సంవత్సరానికి ఘనంగా శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం హృదయ పూర్వకంగా స్వాగతం పలికింది. ఈ కార్యక్రమంలో జ్ఞాన సంగమ హై స్కూల్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకుడు శివరాజ్ పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, " విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకునే మార్గంలో ప్రతిసారీ మెరుగుపడాలి ఉన్నత స్థాయిలో ఎదగాలంటే పట్టుదల, క్రమశిక్షణ అత్యవసరం. అని చెప్పారు. అలాగే ఉపాధ్యాయుల కృషిని ఆయన కొనియాడారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అపూర్వమైనది ," అని పేర్కొన్నారు. పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల జీవితాల్లో కొత్త ఆశయాలను, అభివృద్ధికి కొత్త దిశలను తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నామని, విద్యార్థులు తమ శ్రద్ధతో గొప్ప విజయాలు సాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేసింది పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు...



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్, 12 నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి నూతన గ్రామ కమిటీల నిర్మాణం, ముప్పై యేండ్ల ఉద్యమ ప్రస్థానం, సాధించిన విజయాలు, 31వ ఎం ఆర్ పి ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల గురించి మేడ్చల్ జిల్లా కీసర మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ ఆధ్వర్యంలో ముఖ్య నేతల సమావేశం ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ నాయకులు మేడ్చల్ జిల్లా ఇంచార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ పాల్గొన్నారు సీనియర్ నాయకులూ కీసర మండల ఇంచార్జ్ ఏనూతుల నగేష్ మాదిగ నేతృతంలో మండల పరిధి గ్రామాల్లో నిర్మాణం కోసం పని విభజన గురించి చర్చించడం జరిగింది సమావేశం మండల అధ్యక్షుల కార్యవర్గ సభ్యులు మంచాల మహేందర్ , తుడుం శ్రీనివాస్ , మాజీ ఇంచార్జ్ బుడిగె జగన్ , బాలరాజు , రవి కుమార్ , సాయిలు తదితరులు పాల్గొన్నారు... సామాజిక ఉద్యమ నమస్కారాలతో... ఏనూతుల నగేష్ మాదిగ ఎం ఆర్ పి ఎస్ ఇంచార్జ్ కీసర మండలం పంగ ప్రణయ్ మాదిగ ఎం ఆర్ పి ఎస్ అధ్యక్షులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా

# విమాన ప్రమాదంతో రంగంలోకి ఇండియన్ రైల్వే అహ్మదాబాద్ నుంచి స్పెషల్ ట్రైన్స్




**గుజరాత్/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 12**

గుజరాత్ అహ్మదాబాద్ లో మధ్యాహ్నం జరిగిన ప్రమాదం దేశం మొత్తాన్ని కుదిపేసింది. ఈ ప్రమాదంలో ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ డ్రీమ్ లైనర్ విమానం 242 మందితో ప్రయాణిస్తూ ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో తిరిగి ప్రకటన చేసే వరకు ఎయిర్ పోర్టును సైతం మూసివేస్తున్నట్లు సివిల్ ఏవియేషన్ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. అయితే విమానాశ్రయం సమీపంలోనే జరిగిన ప్రమాదం వల్ల సామాన్య ప్రజలు, విమాన ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున భారతీయ రైల్వే సంస్థ రంగంలోకి దిగింది. ప్రమాదం జరిగిన అహ్మదాబాద్ నుంచి ప్రత్యేక రైళ్లను ఇతర ప్రాంతాలకు నడపనున్నట్లు వెల్లడించింది. విమాన సేవలు తాత్కాలికంగా రద్దు కావటంతో ఇబ్బంది పడుతున్న ప్రయాణికులకు ఇది కొంత ఉపశమనాన్ని అందిస్తుందని రైల్వే శాఖ వెల్లడించింది. రాత్రి 12 గంటలకు అహ్మదాబాద్ నుంచి రెండు ప్రత్యేక రైళ్లను ఒకటి ఢిల్లీకి, మరొకటి ముంబైకి నడపాలని నిర్ణయించింది. ఈ రైళ్లలో ఏసీ 3 టైర్ కోచ్ లు ఉంటాయని వెల్లడించింది. ఈ సౌకర్యం విమాన సేవల్లో అంతరాయం వల్ల ఇబ్బంది పడే ప్రజలకు, అలాగే ఇతర నగరాల నుంచి తమ ప్రయాణాలను కొనసాగించటానికి దోహదపడనుంది. ప్రస్తుతం అహ్మదాబాద్ విమానాశ్రయం లోపలికి గానీ లేదా విమానాశ్రయం నుంచి బయటికి కానీ ఎలాంటి విమానాల రాకపోకలు లేవు. అయితే వీటిని తిరిగి ఎప్పుడు మొదలుపెడతారనే అంశంపై ప్రస్తుతం స్పష్టత లేకపోవటంతో ఇప్పటికే విమాన టిక్కెట్లను బుక్ చేసుకున్న చాలా మంది ప్రయాణికులు ఇబ్బందులను కొంత మేర తగ్గించటానికి రైల్వే నడుపుతున్న స్పెషల్ ట్రైన్స్ సహాయం చేయనున్నాయి. ఒక విధంగా ఇవి ఇతర నగరాల్లో విమానాశ్రయాల నుంచి తమ డెస్టినేషన్లకు వెళ్లేందుకు ప్లాన్ చేసుకునేవారికి హెల్ప్ అవుతుంది. ప్రస్తుతం అహ్మదాబాద్ విమానాశ్రయానికి రావాల్సిన విమానాలను సైతం అధికారులు ఇతర ఎయిర్ పోర్టులకు తరలిస్తున్నట్లు తెలుస్తోంది. అందువల్ల రైల్వేలు నడపనున్న స్పెషన్ ట్రైన్స్ రద్దీని కూడా తగ్గించటానికి దోహదపడనుంది.

# మంగ్లీ బర్త్ డే పార్టీ వివాదంలో నటి దివి.

## వివాదాస్పదంగా మారిన మంగ్లీ బర్త్ డే వేడుకలు పోలీసులతో దివి దురుసుగా ప్రవర్తించారంటూ వార్తలు ఆధారాలు లేకుండా వార్తలు రాయొద్దని విన్నపం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 12**

సినీ గాయని మంగ్లీ పుట్టినరోజు వేడుకకు సంబంధించిన వివాదంలో బిగ్ బాస్ ఫేమ్, నటి దివి కూడా చిక్కుకున్నారు. ఈ పార్టీ విషయంలో ఆమె పోలీసులతో దురుసుగా ప్రవర్తించారని, వారికి సహకరించలేదని వార్తలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో మీడియా తనపై దృష్టి సారించడంతో దివి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఆమె ఒక వాయిస్ నోట్‌ను విడుదల చేసి, తన ఆవేదనను పంచుకున్నారు ఈ వివాదం గురించి దివి మాట్లాడుతూ, "మీడియా మిత్రులకు ఒక చిన్న విన్నపం. స్నేహితురాలి పుట్టినరోజు వేడుకకు వెళ్లినప్పుడు అక్కడ జరిగే అన్ని తప్పులను మాపై నెట్టేయడం సరికాదు. మీరు కూడా ఒకసారి వాస్తవాలను పరిశీలించండి. నేను ఏదైనా తప్పు చేసినట్లు నిజంగా ఆధారాలు ఉంటే, అప్పుడు నా ఫొటో వేయండి, తప్పులేదు. కానీ, ఎలాంటి ఆధారాలు లేకుండా నా ఫొటోను ఉపయోగించి, ఇలా ప్రతికూలంగా వార్తలు రాస్తే నా కెరీర్‌కు చాలా నష్టం కలుగుతుంది" అని ఆమె అన్నారు. తాను ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చానని దివి గుర్తుచేశారు. "స్నేహితురాలు పార్టీకి పిలిస్తే వెళ్లాను. పుట్టినరోజు పార్టీకి వెళ్లినందుకు అక్కడ జరిగిన పొరపాట్లను నాపై మోపడం ఎంతవరకు సమంజసం? దయచేసి నా ఫొటోలు వాడకండి, దీనివల్ల నాకు ఇబ్బంది కలుగుతోంది" అని దివి తన వాయిస్ నోట్‌లో పేర్కొన్నారు. మంగ్లీ బర్త్ డే పార్టీకి హాజరైన దివి, పోలీసుల విధులకు ఆటంకం కలిగించారనే ఆరోపణలు రావడంతో ఈ వివాదం మొదలైంది. ఈ ఆరోపణల నేపథ్యంలోనే దివి తన స్పందనను తెలియజేస్తూ, మీడియా సంయమనం పాటించాలని కోరారు.

# సునీల్ కుటుంబానికి అండగా ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బానోతు వెంకన్న నాయక్




**ములుగు జిల్లా జూన్ 12 నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

ములుగు జిల్లా ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు భూక్య సునీల్ ఇటీవల హఠాత్ మరణం చెందిన విషయం తెలిసింది వారి కుటుంబానికి ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బానోతు వెంకట్ నాయక్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన జర్నలిస్టులు సునీల్ కుటుంబానికి అండగా నిలవాలని ఉద్దేశంతో ఆర్థిక సహాయం చేసినారు ఆ మొత్తం నగదును రాష్ట్ర అధ్యక్షుల చేతుల మీదుగా 30 వేల రూపాయలు వారి కుటుంబానికి అందించారు ఈ సందర్భంగా బానోత్ వెంకట్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న ట్రైబల్ జర్నలిస్టుల కు అందరికీ టి డబ్ల్యూ జె ఏ అండగా ఉంటుందని ఆపద సమయంలో మేమున్నామనే భరోసా బాధిత కుటుంబానికి కల్పించడం మంచి ఉద్దేశమని అన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బాలాజీ నాయక్, రాష్ట్ర కార్యదర్శి భాస్కర్ నాయక్,ములుగు జిల్లా అధ్యక్షులు బానోత్ వెంకన్న, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నేతావత్ సుధాకర్, హన్మకొండ అధ్యక్షులు హుస్సేన్ నాయక్, జిల్లా కార్యదర్శి ముకులోతు శరత్, హన్మకొండ కోశాధికారి సిద్దు నాయక్,జిల్లా ఉపాధ్యక్షుడు పోరిక జిల్లా నాయకులు లావుడియా రాజు నాయక్, అజ్మీర వెంకట్ సునీల్ పోరిక రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# దహన సంస్కారాలకు కట్టలు ఏర్పాటు చేసిన కోనేరు కోనప్ప



**కౌటాల మండలం నివాస్ న్యూస్ జూన్ 12**

కౌటల మండలంలోని కౌటల ,తలోడి గ్రామంలో ఎవరైనా మరణించినట్లు అయితే దహన సంస్కారాలకు కట్టెల కొరత తీవ్ర ఇబ్బంది అవుతుంది, కొన్ని సందర్భాల్లో కట్టెల కొరకు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి, ఈ విషయం స్థానిక నాయకులు మాజీ సిర్పూర్ శాసన సభ్యులు కోనేరు కోనప్ప దృష్టికి తీసుకవేళ్లడంతో వారు వెంటనే స్పందించి కావలసిన కట్టెలు ఏర్పాటు చేసి వారి సమస్యను పరిష్కరించారు, ఈ సందర్భంగా గ్రామస్తులు కోనేరు కోనప్ప గారికి ధన్యవాదాలు తెలిపారు, ఈ రోజు తలోడి గ్రామానికి చెందిన ఒకరు చనిపోతే వారి దహన సంస్కారాలకు ఉచితంగా కట్టెలు స్వయంగా కోనేరు కోనప్ప రమాదేవి దంపతులు కట్టెలకు పూజలు నిర్వహించి మృతుల కుటుంబ సభ్యులకు అందజేసారు,

## మొదటి పేజీ తరువాయి

# 50 నిమిషాలు18 ప్రశ్నలు కాళేశ్వరం కమిషన్ కేసీఆర్?ను ఏం అడిగింది? ఆయన ఏం చెప్పారు

సీడబ్ల్యూసీ సర్వేల మేరకు మేడిగడ్డ వద్ద 282.3 టీఎంసీల నీటి లభ్యత ఉన్నట్టు తేలింది. ఆ నీటి నుంచి 230 టీఎంసీల నీటిని ఎత్తిపోసుకునేందుకు అవకాశం ఉంటుందని మా ప్రభుత్వం భావించి మేడిగడ్డ వద్ద బ్యారేజీని నిర్మించేందుకు నిర్ణయం తీసుకున్నది.

50 నిమిషాలు..18 ప్రశ్నలు

కోర్టు హాల్‌లో కేవలం ఐదుగురు మాత్రమే ఉన్నారు. కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్, కేసీఆర్, కమిషన్సెక్రటరీ, ఇద్దరు నోడల్అధికారులు మాత్రమే విచారణ సందర్భంగా హాల్‌లో ఉన్నారు. 11:58 గంటలకు కేసీఆర్ విచారణ హాల్‌లోకి వెళ్లారు. అనంతరం కమిషన్ చైర్మన్మధ్యాహ్నం 12:02 గంటలకు హాల్‌లోకి వెళ్లి విచారణ ప్రారంభించారు. దేవుడి మీద ప్రమాణంతో ప్రారంభమైన కేసీఆర్ విచారణ.. 12:52 గంటల వరకు సాగింది. మొత్తంగా 50 నిమిషాల పాటు సాగిన విచారణలో కేసీఆర్‌కు కమిషన్18 ప్రశ్నలు సంధించినట్టు తెలిసింది. విచారణ సందర్భంగా కమిషన్‌కు కేసీఆర్ పలు డాక్యుమెంట్లను సమర్పించారని సమాచారం. దాంతో పాటు ప్రాజెక్టు పీపీటీని కమిషన్‌కు ఆయన అందించారు. ఇటీవల తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి హరీశ్రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన పీపీటీలో కొన్ని మార్పులను చేసి కమిషన్‌కు కేసీఆర్ అందజేసినట్టు సమాచారం.

భవన్ముందు బీఆర్ఎస్ క్యాడర్ హల్‌చల్..

కేసీఆర్‌ను బుధవారం ఉదయం ఫామ్‌హౌస్‌లో హరీశ్రావు, కేటీఆర్, కవిత సహా మాజీ మంత్రులు, పలువురు నేతలు కలిశారు. అక్కడి నుంచి అందరూ కమిషన్ విచారణకు బయల్దేరారు. అయితే ఒక్క కవిత మినహా మిగతా నేతలంతా బీఆర్కే భవన్‌కు వచ్చారు. బీఆర్ఎస్ పెద్దల పిలుపు మేరకు భారీ సంఖ్యలో నేతలు, కార్యకర్తలు బీఆర్కే భవన్‌కు చేరుకున్నారు. కేసీఆర్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. భారీ సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు తరలి రావడంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడ్డాయి. కాగా, కేసీఆర్ విచారణ నేపథ్యంలో బీఆర్కే భవన్ చుట్టుపక్కల భారీ పోలీస్బందోబస్తు ఏర్పాటు చేశారు.

బీఆర్ఎస్ కార్యకర్తలు బీఆర్కే భవన్‌లోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించగా తోపులాట పరిస్థితి ఏర్పడింది. ఇక కేసీఆర్‌తో పాటు కేవలం 9 మందినే లోపలికి పోలీసులు అనుమతించారు. మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, ఎమ్మెల్యేలు హరీశ్రావు, ప్రశాంత్రెడ్డి, పద్మారావు గౌడ్, బండారి లక్ష్మారెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, జోగినపల్లి సంతోష్కుమార్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మహమూద్అలీని మాత్రమే లోపలికి పంపించారు. వాస్తవానికి తొలుత పల్లా రాజేశ్వర్రెడ్డి పేరు లిస్టులో ఉండగా.. ఆయన బుధవారం ఉదయం కిందపడడంతో కాలికి గాయమై ఆసుపత్రిలో చేరారు. ఈ నేపథ్యంలోనే ఆయన స్థానంలో సంతోష్‌ను లోపలికి పంపించారు.

వన్ టు వన్ విచారణ..

కేసీఆర్ విచారణ మొత్తం వన్టు వన్ సాగింది. ముందు ఓపెన్ కోర్టులోనే విచారించాలని కమిషన్ అనుకున్నప్పటికీ.. తన ఆరోగ్యం బాగాలేదని కమిషన్‌కు కేసీఆర్ చెప్పినట్టు తెలిసింది. అంతమంది ముందు ఓపెన్కోర్టులో విచారణ చేస్తే ఇబ్బంది అవుతుందని, వన్టు వన్ చేయాలని కోరినట్టు సమాచారం.

దీంతో అప్పటిదాకా కోర్టు హాల్‌లో ఓపెన్ కోర్టు కోసం వేచి చూస్తున్న జర్నలిస్టులు, అధికారులను.. కమిషన్ వర్గాలు బయటకు పంపించాయి. ఓపెన్ కోర్టు ఉండదని, ఇన్పైడ్ విచారణ అని కమిషన్అధికారులు చివరి నిమిషంలో సమాచారం ఇచ్చారు. కాగా, చట్టంలోని నిబంధనల ఆధారంగా కేసీఆర్‌కు కమిషన్ముఖాముఖి వెసులుబాటును కల్పించినట్టు కమిషన్ వర్గాలు వెల్లడించాయి.

# మెడికల్ కాలేజీ హాస్టల్ పై కుప్పకూలిన విమానం





**అహ్మద్ బాద్/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 12**

బి ఆర్ జె మెడికల్ కాలేజ్ హాస్టల్ పై కూల్న విమానం మెడికల్ కాలేజీ హాస్టల్ మెస్ పై, విమానం కూ లడంతో భోజనం చేస్తున్న 20మంది మేడికోలు విద్యార్థులుమృతి చెందిన ట్లు అధికారుల.సమాచారం

# భూ భారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి అన్నారు





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్, 12 నివాస్ న్యూస్ ప్రతినిధి:-రైతుల సమస్యలను పరిష్కారంలో ఎలాంటి అలస్యం చేయకుండా వెను వెంటనే పరిష్కరించి రైతులకు ప్రభుత్వం పై భరోసా కల్పించాలని, భూ భారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి అన్నారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో భాగంగా గురువారం మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం, అత్వేల్లి గ్రామాలలో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సును అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సదస్సులో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే ఆన్‌లైన్ లో నమోదు చేయాలని, మస్యలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించి, సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు ఆయన సూచించారు. ఈ సదస్సుల ద్వారా రెవెన్యూ రికార్డ్ లను సక్రమంగా నిర్వహించుటకు అవకాశం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులు ఏవిధంగా ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నారని రెవెన్యూ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆర్జీలను నిర్ధేశిత కోడ్‌లలో నమోదు చేయాలని, రైతులకు సంబందిత డాక్యూమెంట్లను జతచేయాలని తెలియజేయాలన్నారు. ఆర్జీదారులతో సౌమ్యంగా వ్యవహరించాలని, చొరవతీసుకొని వారికి అవసరమైన సలహాలు, సూచనలను అందించాలన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి అయినట్లు దృష్టికి వస్తే తగిన చర్యలు తీసుకోని,

ప్రభుత్వ భూముల పరిరక్షణకై పాటుపడాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ అధికారులకు స్పష్టం చేశారు. ఆర్జీలు సమర్పించిన ప్రతి దరఖాస్తుదానికి రశీదులు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు వేతనాలివ్వండి

సంతనూతలపాడు : గత 3 నెలలుగా ఉపాధి కూలీలకు వేతనాలు ఇవ్వకపోతే వారు ఎలా బ్రతుకుతారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని ఆర్ లక్ష్మీపురం గ్రామంలో గురువారం ఆయన ఉపాధి పనుల దగ్గర ఉన్న కూలీల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూలీలు మాట్లాడుతూ తమకు మూడు నెలల నుంచి వేతనం డబ్బులు ఇవ్వలేదని తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వ్యవసాయ పనులు లేక ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు వేతనాలు మూడు నెలల నుంచి ఇవ్వకపోతే వారు ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. గతంలో తట్ట, పార, మంచినీళ్లకు అదనంగా డబ్బులు ఇచ్చేవారని అన్నారు.

# ఆశ్చర్యం.! విమాన ప్రమాదంపై 6 నెలల ముందే ట్వీట్ నెట్టింట వైరల్

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 12**

అహ్మదాబాద్ ఎయిర్పోర్టు నుంచి 242 మందితో లండన్లోని గాట్విక్ ఎయిర్పోర్ట్కు బయలుదేరింది ఎయిరిండియా విమానం.మధ్యాహ్నం 1.17 నిమిషాలకు టేకాఫ్ తీసుకుని 2 నిమిషాల్లోనే మేఘనిలోని గుజ్రెల్ విమానాశ్రయ సమీపంలో కుప్పకూలింది. భారీ పేలుడు కారణంగా దట్టమైన పొగలు వ్యాపించాయి. గురువారం మధ్యాహ్నం సంభవించిన ఈ ఘోర విమాన దృశ్యాలు అందరి హృదయాలను కలచివేస్తున్నాయి. అయితే ఈ విమాన ప్రమాదంపై ఓ మహిళ ఆరు నెలల ముందే ట్వీట్ చేసింది. ప్రస్తుతం ఇంటర్నెట్లో ఆ ట్వీట్ వైరల్ అవుతోంది. ఈ ప్రమాదాన్ని 'ఆస్ట్రో షర్మిష్ఠా' అనే మహిళ డిసెంబర్ 29, 2024లోనే ట్వీట్ చేసింది. '2025లో ఏవియేషన్ వృద్ధి అద్భుతంగా ఉంటుంది. కాకపోతే సేఫ్టీ, సెక్యూరిటీ పరంగా ఇబ్బందులు ఉంటాయి. అలాగే, విమానం కూలింది అనే బ్రేకింగ్ వార్తలు మనల్ని కలిచి వేస్తాయి'. అని ఆ మహిళ 6 నెలలకు ముందే అంచనా వేసి చెప్పింది. అలాగే జూన్ 5, 2025న కూడా ఇదే ట్వీట్ను రీ–ట్వీట్ చేస్తూ.. 'ఓ విమాన ప్రమాదం జరుగుతుందని..





అది విమానయాన సంస్థను 2025లో నాశనం చేస్తుందని గట్టిగా అంచనా వేస్తున్నట్టు మళ్లీ చెప్పుకొచ్చింది'. ప్రస్తుతం ఆ మహిళ ట్వీట్లు వైరలవుతున్నాయి.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మృతి చెందిన వారికి కొవ్వొత్తులతో ఘనమైన నివాళులర్పించిన సిద్దిపేట వాసులు



**సిద్దిపేట్ జిల్లా నివాస్ న్యూస్ జూన్ 12**

సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమానంలో ప్రమాదానికి గురైన ప్రయాణికులు అకాల మరణం మిడికో కాలేజీ విద్యార్థులు మృతి చెందిన పట్ల ప్రముఖ సామాజిక ప్రజా సేవకులు వలస సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులు అర్పించి వారి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వలస సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద విమాన ప్రమాదమని ఆయనే విచారాన్ని వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాల కోటి రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు మిడికో కాలేజీలో చదువుతున్న విద్యార్థులు ప్రమాదంలో చనిపోవడం మన జాతి రత్నాలుగా వారికి సంతాపాన్ని వ్యక్తం చేశారు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని దేవుడు కల్పించాలని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో గవ్వ కమలమ్మ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు గవ్వ వంశీధర్ రెడ్డి యువ న్యాయవాది జేరిపోతుల కిరణ్ కుమార్ సామాజిక కార్యకర్త డాక్టర్ వేల్పుల శంకర్ తదితరులు పాల్గొన్నారు నరాల కోటేశ్వర్ మెరుగు కనకరాజు వేముల శ్రీనివాస్ లింగం కక్కర్ల వేణుగోపాల్ గౌడ్ మధు వీరగాని ఎల్లయ్య గౌడ్ చింతల పెల్లి రాజిరెడ్డి జేరిపోతుల రమేష్ తిరుపతి వెంకటేష్ చంద్రయ్య ఘనంగా నివాళులర్పించారు తదితరులు నాయకులు పాల్గొన్నారు

## అహ్మదాబాద్ విమాన ప్రమాద బాధ్యులను వదలిపెట్టం కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు




**గుజరాత్/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 12**

గాంధీనగర్ అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నామని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. గురువారం (జూన్ 12) గుజరాత్?లోని అహ్మదాబాద్?లో ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలిన విషయం తెలిసిందే. దీంతో ప్రధాని మోడీ ఆదేశాల మేరకు రామ్మోహన్ నాయుడు విజయవాడ నుంచి హుటాహుటిన అహ్మదాబాద్?కు వెళ్లారు. విమాన ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. ప్రమాద విషయం తెలియగానే విజయవాడ నుంచి అహ్మదాబాద్ బయలుదేరానని తెలిపారు. ప్రధాని మోడీ తనకు ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారని.. ఈ ఘటన స్థలానికి వెంటనే వెళ్లాలని ఆదేశించారని తెలిపారు. విమాన ప్రయాణికుల్లో చిన్నారులు కూడా ఉన్నారని చెప్పారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుగుతోందని.. అన్ని కోణాల్లో లోతైన దర్యాప్తు జరుగుతోందని తెలిపారు. మృతుల సంఖ్యను ఇప్పుడే ఏమీ చెప్పలేమన్నారు. విమాన ప్రమాన బాధ్యులను వదలిపెట్టమని తెలిపారు. కాగా, గుజరాత్?లో ఘోర విమాన ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. అహ్మదాబాద్?లోని సర్దార్ వల్లభభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయ సమీపంలోని మేఘాని ప్రాంతంలో చెట్టును ఢీకొని ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలింది. 230 మంది ప్రయాణికులు, ఇద్దరు పైలెట్లు, 10 సిబ్బంది మొత్తం 242 మందితో గురువారం (జూన్ 12) మధ్యాహ్నం ఎయిర్ ఇండియా బోయింగ్ విమానం అహ్మదాబాద్ నుంచి లండన్ బయలుదేరింది. ఎయిర్ పోర్టు నుంచి టేకాఫ్ అయిన ఐదు నిమిషాల్లోనే విమానాశ్రయం సమీపంలోని చెట్టును ఢీకొని జనవాసాల్లో కుప్పకూలింది. ఈ ప్రమాదంలో విమానంలో మొత్తం అంటే 242 మంది చనిపోయారు. పైలెట్లు, విమాన సిబ్బంది, ప్రయాణికులు అంతా సజీవ దహనమయ్యారు.

## గ్రామా / వార్డు సచివాలయ ఉద్యోగులకు సొంత మండలం లో పోస్టింగ్ ఉండదు.




**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 12**

తప్పనిసరిగా ఎస్ ఆర్ లో నమోదు చేసిన మండలం కాకుండా వేరే ఏ మండలం లో అయిన బదిలి అవ్వవచ్చు. ఇక మే 31, 2025 నాటికి 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఉద్యోగులకు తప్పనిసరి బదిలీ. మిగతా వారికి ఐచికం జూన్ 30 – గ్రామా వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీల ప్రక్రియకు చివరి తేదీ

## ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలి



**సంగారెడ్డి, జూన్ 12,నివాస్ న్యూస్....**

సంగారెడ్డి మండలం కల్పగూర్ ఉన్నత పాఠశాలలో మొదటి రోజు విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా ఈరోజు విద్యార్థులకు ప్రభుత్వ ఉచిత పుస్తకాలు మరియు యూనిఫామ్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలని,ఇక్కడ నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని అన్నారు.బడి బాటలో భాగంగా విస్తృత ప్రచారం చేస్తున్నామని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దని అందరూ తల్లితండ్రులు గమనించి విద్యార్థులను చేర్పించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, విరాజ్ రెడ్డి, వీణకుమార్, కమల్ జీత్ కౌర్, శైలజ,తెజెందర్ సింగ్, ఆఫీస్ సిబ్బంది ప్రవీణ్, హామీద, రాహుల్ ,సంతోష్,విద్యార్థులు పాల్గొన్నారు.

## తాడేపల్లి తాడేపల్లి పోలీసు స్టేషన్ లో వైసీపీ నేత సజ్జల రామకృష్ణా రెడ్డి పై ఫిర్యాదు




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 12**

రాజధాని మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో చర్యలు తీసుకోవాలని దళిత యువజన జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్లికంభం పాటి శిరీష ఫిర్యాదు.

## ఏడాదిగా చీకటి రోజులు : సజ్జల

అమరావతి బ్యూరో : వైఎస్ జగన్ అంటే నమ్మకమని, చంద్రబాబు అంటే మోసమని వైసిపి కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన వైఫల్యాలపై వైసిపి ప్రచురించిన పుస్తకాన్ని గురువారం సజ్జల రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఏడాది పాలన మొత్తం చీకటి రోజులేనని, రెడ్బుక్ పేరుతో అరాచకం చేస్తున్నారని అన్నారు. వైసిపి ప్రజల కోసం బంగారు భవిష్యత్ ఇచ్చిందని, చంద్రబాబు పాలన వాటిని ధ్వంసం చేస్తోందని విమర్శించారు.

## మూడు నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ ఈనెల 30 వరకు కొనసాగుతుందని పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఎల్ .సుగుణ బాయి తెలిపారు....





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్, 12నివాస్ న్యూస్ ప్రతినిధి:– ప్రభుత్వ ఆదేశాల మేరకు మూడు నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ ఈనెల 30 వరకు కొనసాగుతుందని పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఎల్ .సుగుణ బాయి తెలిపారు. ఆహార భద్రత కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి ఈనెల 30 లోపు వారికి కోటాలను పంపిణీ చేయడం జరుగుతుందని, 3 నెలల స్టాక్ అందుబాటులో ఉంటుందని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో చౌక ధరల దుకాణాలు తెరిచి ఉంటాయని వివరించారు. మేడ్చల్ మల్కాజిరి జిల్లా పరిధిలో ఉన్న రేషన్ కార్డుదారులకు దాదాపు 68% కారుదారులకు మూడు నెలల రేషన్ సరుకులను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి కార్డుదారుడికి రేషన్ సరుకులు అందేలా అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నామని, ఎవరు గాబరా పడాల్సిన అవసరం లేదన్నారు. రేషన్ బియ్యం సక్రమంగా జరిగేలా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, కార్డు దారులు రేషన్ బియ్యాన్ని ఎవరికైనా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చ రించారు. బియ్యం విక్రయించిన వారు పట్టుబడితే కార్డును రద్దు చేయడంతో పాటు వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. నూతన సాఫ్ట్వేర్లో అనేక మార్పులు తీసు కురావడం వల్ల ప్రస్తుతం సరుకుల పంపిణీ వేగంగా జరుగుతోందని పేర్కొన్నారు.పౌరసరఫరాల జిల్లా మేనేజర్ మేడ్చల్ మల్కాజిరి జిల్లా...

## అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం కుప్పకూలిన టాటా స్టాక్స్

**గుజరాత్ హైదరాబాద్ నివాస్ న్యూస్ జూ 12**

మధ్యాహ్నం రెండు గంటల సమయంలో గుజరాత్ అహ్మదాబాద్ విమానాశ్రయానికి చేరువలో పెద్ద విమాన ప్రమాదం చోటుచేసుకుంది. దాదాపు 242 మందితో లండన్ వెళుతున్న విమానం మేఘాని ప్రాంతంలో ఒక్కసారిగా ప్రమాదానికి గురైంది. విమానం క్రాష్ అయింది. టేకాఫ్ అయిన కాసేపటికే ఈ విమానం క్రాష్ అవడంతో ఆ ప్రాంతమంతా దట్టంగా పొగలు అలుముకున్నాయి. అయితే ప్రాథమికంగా ఇప్పటి వరకు అసలు ప్రమాదానికి కారణాలు తెలియరాలేదు. అయితే ప్రయాణికులతో వెళుతున్న ఎయిర్ ఇండియా విమానానికి ప్రమాదం జరగటంతో ఒక్కసారిగా టాటా గ్రూప్ కంపెనీ షేర్లు స్టాక్ మార్కెట్లో ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ఇన్వెస్టర్లు ప్రమాదంతో గందరగోళానికి గురి కావటం టాటా గ్రూప్ లిస్టెడ్ కంపెనీ షేర్లపై ప్రభావాన్ని చూపిందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

ప్రమాద సమయంలో స్టాక్ మార్కెట్లలో టాటా స్టాక్స్ పనితీరు

టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్: 1% కంటే ఎక్కువ క్షీణత
టాటా స్టీల్: షేర్లు 3% తగ్గాయి
టాటా పవర్: 2.5% తగ్గింది
టాటా ఈఎల్ఐఎక్స్ 2% కంటే ఎక్కువ నష్టం
టాటా కమ్యూనికేషన్స్: 1% పైగా పడిపోయింది
టాటా మోటార్స్ 3% కంటే ఎక్కువగా నష్టపోయింది
టాటా కెమికల్స్ 3% తగ్గింది
టాటా కన్స్యూమర్: 2% పైగా పడిపోయింది




టాటా ఇన్వెస్ట్మెంట్ కార్పొరేషన్: దాదాపు 4% తగ్గింది
ఇండియన్ హోటల్స్: 2% పైగా పెరిగాయి

టాటాల చేతికి వచ్చిన తర్వాత కూడా ఎయిర్ ఇండియాలో తరచుగా లోపాలు, ప్రయాణ సమయంలో కొన్ని ప్రమాదాలు జరగటం పెట్టుబడిదారులను ఆందోళనకు గురిచేస్తోంది. వాస్తవానికి టాటా గ్రూప్ నమ్మకానికి, నాణ్యతకు పెట్టింది పేరని భారతదేశంలో సగటు ప్రజల నమ్మకం. అయితే ప్రస్తుతం ఎయిర్ ఇండియా విమానం గుజరాత్ రాష్ట్రంలో ప్రమాదానికి గురికావటంతో బలహీనంగా ఉన్న మార్కెట్లలో ప్రకంపనలు పుట్టించింది.

ప్రస్తుతం అహ్మదాబాద్ నుంచి లండన్ వెళుతున్న ఎయిర్ ఇండియా విమానానికి జరిగిన ప్రమాదంలో ఎలాంటి నష్టం జరిగిందనే విషయం బయటకు రాలేదు. ఈ ప్రమాదంలో ఎవరైనా గాయపడ్డారా లేక మరణించారా అసలు ఆస్తి నష్టం ఎంత, ప్రమాదానికి కారణం ఏంటి అనే విషయాలను ఇప్పటి వరకు అధికారికంగా ఎవ్వరూ వెల్లడించకపోవటం ఇన్వెస్టర్లను కలవరానికి గురిచేస్తోందని నిపుణులు అంటున్నారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం133 మంది ప్రయాణికులు మృతి

**గుజరాత్/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 12**

అహ్మదాబాద్ ఎయిర్ పోర్టు సమీపంలో ఎయిర్ ఇండియా విమానం కూలిపోవడంతో 133 మంది మృతిచెందారు. ప్రమాద సమయంలో విమానంలో 232 మంది ప్రయాణికులు,10 మంది సిబ్బంది ఉన్నారు. గురువారం (జూన్ 12) మధ్యాహ్నం 1.17 గంటలకు ఎయిర్ ఇండియా విమానం లండన్కు బయలుదేరినప్పుడు మేఘనినగర్ ప్రాంతంలో ఈ సంఘటన జరిగింది. విమానంలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటిష్ జాతీయులు, 7 మంది పోర్చుగీస్, ఒక కెనడియన్ ఉన్నారు. అహ్మదాబాద్లోని మేఘనినగర్ ప్రాంతానికి సమీపంలో విమానం కూలిపోయింది. ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ కనిపించింది. అగ్ని మాపక దళాలు ప్రమాద స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనపై ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా ,పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడుతో మాట్లాడారు. ఇద్దరు మంత్రులను అహ్మదాబాద్ వెళ్లి బాధితులకు సాధ్యమైనంత సహాయం అందించాలని ప్రధాని కోరారు. ఈ ప్రమాదం తర్వాత అమిత్ షా గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్తో కూడా మాట్లాడి ప్రమాదంపై ఆరా తీశారు. అహ్మదాబాద్లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డి జి సి ఏ ) ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ ఎయిర్ ఇండియా విమానం బోయింగ్ 787. దాని విమాన నంబర్ AI-171





అహ్మదాబాద్ నుండి గాట్విక్కు వెళ్లింది.ప్రమాద సమయంలో విమానంలో 242 మంది ప్రయాణికులున్నారు. వీరిలో 2 పైలట్లు, క్యాబిన్ సిబ్బంది10 మంది, ప్రయాణికులు 230 మంది ఉన్నారు. కెప్టెన్ సుమిత్ సభర్వాల్ ఎల్ టి సి. కి 8,200 గంటల అనుభవం ఉండగా ఫస్ట్ ఆఫీసర్ క్లైవ్ కుందర్కు 1,100 గంటల అనుభవం ఉంది.

ప్రమాదం గురించి, మృతులు, ఇతర వివరాలకు 011-24610843 , 9650391859 నంబర్లను జారీ చేసింది DGCA.అహ్మదాబాద్ విమాన ప్రమాదం..37 సంవత్సరాల క్రితం జరిగిన విమాన ప్రమాద జ్ఞాపకాలను గుర్తు చేసింది. ఈ ప్రమాదంలో మొత్తం 137 మంది మరణించారు. ఈ ప్రమాదంలో బోయింగ్ 737-200 విమానం వాతావరణ అనుకూలించకపోవడంతో కూలిపోయింది. ఈ ప్రమాదంలో విమానం నోబుల్ నగర్లోని ఒక పొలంలో పడిపోయింది. ఈ ప్రమాదం భారత చరిత్రలో అత్యంత ఘోరమైన విమాన ప్రమాదం.

## ఏడాదిగా చీకటి రోజులు : సజ్జల

అమరావతి బ్యూరో : వైఎస్ జగన్ అంటే నమ్మకమని, చంద్రబాబు అంటే మోసమని వైసిపి కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన వైఫల్యాలపై వైసిపి ప్రచురించిన పుస్తకాన్ని గురువారం సజ్జల రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఏడాది పాలన మొత్తం చీకటి రోజులేనని, రెడ్బుక్ పేరుతో అరాచకం చేస్తున్నారని అన్నారు. వైసిపి ప్రజల కోసం బంగారు భవిష్యత్ ఇచ్చిందని, చంద్రబాబు పాలన వాటిని ధ్వంసం చేస్తోందని విమర్శించారు. వాస్తవాలు తెలుసుకునేందుకు ప్రజలకు అందుబాటులో ఈ పుస్తకాన్ని ఉంచుతున్నామని వివరించారు. కూటమి పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా వెన్నుపోటుదినంగా వైసిపి ఇచ్చిన పిలుపునకు రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున స్పందన వచ్చిందని వివరించారు. రెడ్బుక్ పేరుతో ఇష్టారాజ్యంగా కేసులు నమోదు చేస్తున్నారని వివరించారు. పుస్తకావిష్కరణలో మాజీ మంత్రులు అంబటి రాంబాబు, విడదల రజని, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, ఎమ్మెల్సీలు అప్పిరెడ్డి, చంద్రశేఖర్, కల్యాణి, హనుమంతరావు, అరుణ్కుమార్, పార్టీ ప్రధాన కార్యదర్శి పూడి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# కొత్త మంత్రులు వివేక్, లక్ష్మణ్, శ్రీహరికి శాఖలు ఖరారు చేసిన సీఎం రేవంత్



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 12

తెలంగాణలో కొత్తగా నియమితులైన ముగ్గురు మంత్రులకు శాఖల కేటాయింపు అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ బాధ్యతలు గడ్డం వివేక్‌కు కార్మిక, మైనింగ్ శాఖల అప్పగింత వాకిటి శ్రీహరికి క్రీడలు, యువజన సర్వీసులు, పశు సంవర్ధక శాఖలుముఖ్యమంత్రి వద్ద ఉన్న శాఖలనే కొత్త మంత్రులకు కేటాయింపు మంత్రివర్గంలో 15కు చేరిన సభ్యుల సంఖ్య తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన ముగ్గురు నూతన మంత్రులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం శాఖలను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కేటాయించిన శాఖల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖల బాధ్యతలు అప్పగించారు. గడ్డం వివేక్‌కు కార్మిక శాఖతో పాటు గనులు, భూగర్భ వనరుల శాఖలను కేటాయించారు. వాకిటి శ్రీహరికి క్రీడలు, యువజన సర్వీసులు, పశుసంవర్ధక శాఖల బాధ్యతలను ముఖ్యమంత్రి అప్పగించారు. ఈ తాజా విస్తరణతో తెలంగాణ క్యాబినెట్‌లోని మంత్రుల సంఖ్య 15కు చేరింది. ప్రస్తుతం ఉన్న మంత్రుల శాఖలలో ఎలాంటి మార్పులు చేయకుండా, ముఖ్యమంత్రి తన వద్ద ఉన్న శాఖలనే కొత్తగా నియమితులైన మంత్రులకు కేటాయించడం గమనార్హం.

# సికింద్రాబాద్ నుంచి ఢిల్లీకి 'వందే భారత్ స్లీపర్'



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 12

సికింద్రాబాద్ నుంచి ఢిల్లీకి వందే భారత్ స్లీపర్ నడిపేందుకు రైల్వేశాఖ ప్లాన్ చేస్తోంది. 1667కి.మీ దూరాన్ని ఈ రైలు ఒక్క రోజులోనే చేరనుంది. ఢిల్లీలో రాత్రి 8.50కు బయల్దేరే ఈ రైలు తర్వాతి రోజు రాత్రి 8 గంటలకు సికింద్రాబాద్ రానుంది. థర్డ్ %ూజ% ధర ?3600, సెకండ్ %ూజ ?%4800, ఫస్ట్ %ూజ ?%6వేలు వరకూ ఉండొచ్చు. ఆగ్రా, గ్వాలియర్, ఝాన్సీ, భోపాల్, ఇటార్సి, నాగ్పూర్, బల్లార్ష, కాజీపేట స్టేషన్లలో ఈ రైలు ఆగనుంది.

# హై స్కూల్ ప్రైమరీ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేసిన జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్



సంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ జూన్ 12

సంగారెడ్డి గడ్డపోతారం మున్సిపాలిటీ వావిలాలలో హై స్కూల్ ప్రైమరీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థిని విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేసిన జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్. మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలతో కూడిన నాణ్యతమైన విద్యాబోధనలు ఉపాధ్యాయులు చేస్తున్నారని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులలు ఉపాధ్యాయులు చెప్పిన విధంగా నడుచుకొని మంచి ఉద్యోగాలతో క్రీడాకారులుగా ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాజీ వార్డ్ నెంబర్లు. నాయకులు. యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు

# తల్లికి వందనం పథకం కింద జులై 5వ తేదీన విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాలలో అమౌంట్ జమ అవుతుంది.

| S. No | Activity | Timelines |
|---|---|---|
| 1 | Disbursal of financial assistance to 54,94,703 eligible students | 12.06.2025 |
| 2 | Publication of eligible and ineligible lists at Sachivalayams | 12.06.2025 |
| 3 | Receiving of Objections/Grievances at Sachivalayams | 12.06.2025 to 20.06.2025 |
| 4 | Verification of grievances and preparation of supplementary eligible list | 21.06.2025 to 28.06.2025 |
| 5 | Publication of eligible 1st class and Jr. Inter student lists at Sachivalayams | 30.06.2025 |
| 6 | Disbursal of financial assistance to the eligible beneficiaries. | 05.07.2025 |

7. The Director of School Education; the Director of Intermediate Education; the State Project Director, Samagra Shiksha; the Commissioner, School Infrastructure (MBMB); the Director, Mid Day Meals & SS, the Director, GSWS; the CEO, APCFSS; the CEO, RTGS and the District Collectors shall take necessary action in the matter accordingly.

8. This order issues with the concurrence of the Finance (FMU-SE) Department, vide their U.O.No. FIN01-FMU0PC(SE)/1/2025-FMU-SE (Comp.No. 2862756), dt. 12.06.2025.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

KONA SASIDHAR
SECRETARY TO GOVERNMENT

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 12

ఈరోజు (జూన్ 12 న) డబ్బులు క్రెడిట్ కావు...లి ప్రతి ఒక్కరూ గమనించగలరు. ఈరోజు ప్రభుత్వం G.O.మాత్రమే విడుదల చేసింది.

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం - డాక్టర్ పద్మావతి





ఖమ్మం జిల్లా నివాస్ న్యూస్ జూన్ 12 జూన్

జూన్ 12 ఖమ్మంనేటి సమాజంలో స్త్రీ పురుషులు అనే బేధం లేకుండా మత్తు పదార్థాలకు అలవాటు పడి ఆరోగ్యాలు పాడు చేసుకుంటున్నారని అటువంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని మానవ సమాజం సంపూర్ణంగా జివించాలంటే యోగ ఒక్కటే సైరన మార్గం అని యోగ ప్రతిఒక్కరూ విధిగా చేయాలని తెలియజేస్తూ జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా ఈరోజు గురువారం పెవిలియన్ గ్రౌండ్ లో ఆయుష్ ఆధ్వర్యంలో యోగా అవగాహన నిర్వహించారు ఈ సందర్భంగా ఆయుష్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ శ్రీమతి కె. పద్మావతి ఆధ్వర్యంలో యోగా నిపుణురాలు శ్రీమతి సంధ్యారాణి చే పెవిలియన్ గ్రౌండ్ లోని నడక సాధకులతో నేటి జబ్బులు వాని పరిష్కార మార్గ ఆసనాలతో సంపూర్ణ ఆరోగ్యాన్ని ఎలా పెంపొం దించు కోవచ్చునో డాక్టర్ పద్మావతి చక్కని అవగాహన కలిగించి వారి అనుమానాలను నివృత్తి చేశారు. ఈరోజు జరిగిన యోగ అవగాహన కార్యక్రమంలో పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు మరియు పెవిలియన్ గ్రౌండ్ నడక సాధకులు రామనాథం,రాకం శ్యామ్ బాబు,విజయ్ కుమార్, మందా వెంకటేశ్వర్లు, మంద సుశీల, చంద్రశేఖర్,వెంకట్,భాస్కర్,రమా శేఖరం,పద్మ, సబిత లు పాల్గొన్నారు.

# బిఆర్ కె భవన్ వద్ద చేరుకున్న ఎం ఎల్ ఏ ఎం పీ లు







హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 12

తెలంగాణా తొలి ముఖ్యమంత్రి కే.సి.ఆర్ ని కాళేశ్వరం ప్రాజెక్ట్ పై విచారణ సందర్భంగా బిఆర్కె భవన్ వద్ద చేరుకున్న ఎమ్మెల్యేలు, ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు,ములుగు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి / మాజీ జెడ్పి చైర్ పర్సన్ బడే నాగజ్యోతి ఈరోజు ఘోష్ కమిషన్ ముందుకు తెలంగాణ తోలి ముఖ్యమంత్రి కెసిఆర్ కాళేశ్వర్ పై విపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టిన బిఆర్ఎస్- ఘోష్ కమిషన్ కు ఆధారాలతో సహా క్లారిటీ ఇవ్వనున్న కేసీఆర్

# ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం

## విమాన ప్రమాదంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి మృతి



గుజరాత్/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 12

అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపాని మరణించినట్టు నిర్ధారించిన అధికారులు

# కార్పొరేట్లకు ఖనిజ సంపదను దోచి పెట్టేందుకే ఆపరేషన్ కగార్: బాల నరసింహ



నివాస్ న్యూస్ ప్రతినిధి.దేశం అడవుల్లో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్లకు దోచి పెట్టేందుకు అడవుల నుంచి నక్సలైట్లు ఆదివాసీలను తరిమేసేందుకు బిజెపి ప్రభుత్వం ఆపరేషన్ కగార్ చేపడుతోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల నరసింహ విమర్శించారు. గురువారం వనపర్తి సిపిఐ జిల్లాలో జిల్లా కార్యదర్శి కే విజయరాములు అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ల కోసం పనిచేస్తుందా, ప్రజల కోసమా అన్నది స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. స్వాతంత్ర పోరాటంలో పాల్గొనని బిజెపి దేశభక్తి గురించి మాట్లాడుతోందని, పోరాటంలో పాల్గొన్న వారు ఉంటే రుజువు చేయాలన్నారు. భారతదేశం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రిమోట్ కంట్రోల్ లో పనిచేస్తుందనిగతంలో ఎన్నడు ఈ పరిస్థితి లేదన్నారు. సనాతన ధర్మాన్ని కాపాడాలని బిజెపి చెబుతోందని సతీసహగమనం వంటి దురాచారాలు దేశంలో కొనసాగాలా బిజెపి నాయకులు సమాధానం చెప్పాలన్నారు. వానాకాలం మొదలైందని రాష్ట్రంలో రైతులకు విత్తనాలు ఎరువులు కొరత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తగినన్ని ఎరువులను రాష్ట్రానికి కేంద్రం ఇవ్వలేదని చెబుతున్నారని గుర్తు చేశారు. 35 శాతం మంది రైతులకు ఇంకా రుణమాఫీ కాలేదని వెంటనే మాఫీ చేయాలన్నారు. రైతు భరోసా నాలుగు ఎకరాలు ఉన్న రైతుల వరకే వేశారని తక్కిన రైతులకు రైతు భరోసా సొమ్ము ఖాతాల్లో జమ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ వికాస్ పథకానికి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. ప్రజలు రైతుల సమస్యలపై పోరాటానికి సిపిఐ శ్రేణులు సిద్ధం కావాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయ రాములు, వనపర్తి పట్టణ కార్యదర్శి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రయ్య, అబ్రహం, సీఎన్ శెట్టి, రవీందర్, భాస్కర్, గోపాలకృష్ణ, కుతుబ్, శ్రీహరి, డంగు కురుమయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల మోతను నిలువరించండి

**టెక్స్ట్ బుక్స్, యూనిఫామ్స్ దోపిడీని అరికట్టండి**

**విద్యార్థులకు కనీస సౌకర్యాలను కల్పించండి**

**ప్రతి పాఠశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులను నియమించాలి**

**మే నెలలో టీచర్ల చే విస్తృత ప్రచారం కానీ వారికి జీతాలు నిల్**

**విద్యాశాఖ అధికారినికి మెమోరెడం సమర్పించిన సామాజిక సేవకులు కర్నె బాబురావు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ జూన్ 12

మణుగూరు సబ్ డివిజన్ వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలలో ఫీజుల దోపిడిని అరికట్టి, తల్లిదండ్రులకు విద్యార్థులకు న్యాయం చేయాలని, సామాజిక సేవకులుకర్నేబాబురావు గురువారం మండల విద్యాశాఖ అధికారినికి స్వర్ణ జ్యోతి కి మెమోరెడం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సబ్ డివిజన్ లోకాయ కష్టం చేసే తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉజ్వలభవిష్యత్తునుఅందించేందుకు ప్రైవేటు పాఠశాలను ఆశ్రయిస్తే అక్కడ చదువుకునే రోజులు పోయి చదువు"కొనే"రోజులువచ్చాయన్నారు. బడి తలుపులు తీస్తున్న వేళ తల్లిదండ్రుల్లో ఫీజుల టెన్షన్ మొదలైం,ప్రైవేటు స్కూళ్ళు, కార్పొరేట్ విద్యాసంస్థలలో పుస్తకాలు, ఫీజులు చూస్తుంటే తల్లిదండ్రుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయన్నారు. ఓ వైపు ప్రవేట్ విద్యాసంస్థలు ఫీజుల మోతతో వ్యవహరించడంతో పాటు,అడ్డదిడ్డంగాఫీజులుపెంచేస్తూ.. ఇష్టారాజ్యంగా పీజులను వసూళ్లు చేస్తున్నా విద్యాశాఖ అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడడం లేదని మండిపడ్డారు. ఈ విషయం పై పలు మార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకున్నపాపానాపోలేదన్నారు. తోక పేర్లతో నిర్వహిస్తున్న పాఠశాలలలో పీజీల దోపిడీ యదేచ్ఛగా సాగుతున్నడంటం తో పాటు ఆ పాఠశాలలోనే పుస్తకాలు, యూనిఫాం పేరుతో వసూళ్లకు

పాల్పడుతున్న ఘటనలు అనేకం వెలుగు చూస్తున్నాయన్నారు.

దీంతో తల్లిదండ్రులపై చదువుల భారం కొనసాగి చదువుకునే రోజులు పోయి చదువు కొనే రోజులు వచ్చాయన్నారు. ఎల్‌కేజీ నుంచే ఫీజుల బాదుడు భారీగా ఉంటుండడంతో తల్లిదండ్రులు ఏం చేయాలోతెలియకసతమతమవుతు,బడితలుపులుతెరిచేసమయానికి పిల్లలు చదువు కోసం వేలల్లో, లక్షల్లో సొమ్ములు చూసుకోవాల్సి పరిస్థితి దాపురించిందన్నారు. కనీసం ఫీజులు వాయిదా రూపంలో చెల్లించడానికి కూడా ససేమిరా అంటుంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చని,. ఒక పేరున్న ప్రైవేట్ స్కూల్‌లో చదివించాలంటే ఆరు నుంచి పదో తరగతి వరకు తరగతిని బట్టి ఒక్కో విద్యార్థికి రూ.50 వేల నుంచి 80 వేల వరకు ఫీజుల రూపంలో అవుతుందని,

దీనికి ట్రాన్స్‌పోర్టు ఫీజు అదనం గా

ఉందన్నారు. ఖరీదైన పీజులకు తోడు తమ పాఠశాలలోనే స్కూల్ బుక్స్ యూనిఫామ్స్ కొనుగోలు చేయాలని తల్లిదండ్రులపై ఒత్తిడి పెంచుతున్నారని, పిల్లవాడికి అంత ఖరీదైనబుక్స్ఏముంటాయనిప్రశ్నించారు. ప్రతి సంవత్సరం ఇలా ఫీజులుఇష్టారాజ్యంగాపెంచుకొంటూ పోతే ఎలా చదివించు కోవాలని ఓ మధ్య తరగతి కుటుంబం ఆవేదన చెందుతోందన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న చదువుల భారం తగ్గించేందుకు గత ప్రభుత్వం కొంత ప్రయత్నం చేసి పేరెంట్స్ కమిటీ సభ్యులతోచర్చించిఆరోగ్యకరమైన, హర్షనీయమైన ఫీజుల విధానం ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రయత్నిస్తే సఫలం కాలేదన్నారు. ప్రైవేటు స్కూల్స్ యజమాన్యాలు ప్రభుత్వ చర్యలు అమలు చేయనీయలేదని, పేరెంట్స్ కూడా ప్రైవేటు స్కూల్స్ మాయలో పడిపోతున్నారని,

ఇంగ్లీషు మీడియం పేరుతో సరైన విద్యార్హతలు లేని ట్యూటర్లతో బోధన చేస్తున్నప్పటికీ అక్కడ ఏదో చేప్పేస్తారు అనే అపోహతో అధిక ఫీజులు చెల్లించి మరీ ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్స్‌లో చేర్పించి అప్పులు పాలవుతున్నారన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి అధిక పీజులు వసూలు చేసే ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలతో ఎప్పటికప్పుడు చర్చలు జరిపి అందరికీ ఆమోద యోగ్యమైన ఫీజులునిర్ణయించాలనిసూచించారు. అలాగే మే నెలలో కూడా విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేసే ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు, అధ్యాపకులను

ప్రచారం కోసం వాడుకునే వారు

కనీసం ఉపాధ్యాయులకు మే నెల జీతాలు ఎందుకు చెల్లించడం లేదో సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు అధిక పీజులను వసూలు చేసే ప్రైవేట్ విద్యాసంస్థలను కట్టడి చేసే విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని కోరారు. లేనిచో జిల్లా విద్యాశాఖ అధికారులకు,విద్యాశాఖ మంత్రికి సమగ్ర వివరాలతో ఫిర్యాదు చేసి న్యాయం చేయాలని కొరతమని బాబురావు తెలిపారు.

# వేశ్యా విశ్లేషకుడు కృష్ణంరాజు అరెస్ట్ !



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 12

అమరావతి ప్రాంతాన్ని వేశ్యా రాజధానిగా ప్రచారం చేస్తూ కొన్ని వీడియోలు చూపించి మరీ.. తాను అన్నది కరెక్టేనని విశ్లేషణలు చేస్తున్న వేశ్యా స్పెషలిస్ట్ విశ్లేషకుడు కృష్ణంరాజును విశాఖలో పోలీసులు అరెస్టు చేశారు. రాజధాని ప్రాంత మహిళల్ని ఘోరంగా కించ పరచిన కేసులోఆయనపై కేసులు నమోదయ్యాయి. తన మాటలు వివాదం అయినప్పుడు అజ్ఞాతంలోకి వెళ్లిన ఆయన.. పలు చోట్ల తిరిగినట్లుగా తెలుస్తోంది. మొదట హైదరాబాద్‌కు .. ఆ తర్వాత విశాఖకు అక్కడ్నుంచి ఒడిషా పారిపోయేందుకు సన్నాహాలు చేసుకుంటున్న సమయంలో ఏపీ పోలీసులు అరెస్టు చేశారు. అమరావతి మహిళను కించ పరిచిన వ్యవహారంలో నమోదైన కేసుల్లో ఆయన ఏ వన్ నిందితుడిగా ఉన్నారు. కేసు నమోదు కాగానే పారిపోయారు. ఏ 2గా ఉన్న కొమ్మినేని శ్రీనివాసరావును ఇప్పటికే అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు. ఇప్పుడు కృష్ణంరాజును అరెస్టు చేశారు. వివాదం అయిన తర్వాత కూడా ఆయన తన వాదనకు ఆధారాలు ఉన్నాయని బ్రోతల్ రెయిడ్స్ వార్తల్ని చూపించారు. ఆయన తీరు ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టేలా ఉండటంతో పోలీసులు సీరియస్ గా తీసుకున్నారు. జాతీయ మహిళాకమిషన్‌తో పాటు ఎన్‌హెచ్‌ఆర్సీ కూడా కేసులు నమోదు చేసింది. విశాఖ నుంచి తీసుకు వచ్చిన తుళ్లూరు పోలీసులు ఆయనను మంగళగిరి కోర్టులో హాజరు పరిచే అవకాశం ఉంది. కృష్ణంరాజు అనే వ్యక్తి వైసీపీతో కుమ్మక్కు అయి రాజధాని రైతులపై విపరీత వ్యాఖ్యలు చేయడం ద్వారా.. ఘర్షణలు సృష్టించాలని తద్వారా వచ్చే పెట్టుబడుల్ని.. జరుగుతున్న పనుల్ని ఆపాలన్న కుట్రతో వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోలీసులు ఈ కుట్రలను చేధించనున్నారు.

## గుజరాత్ ఘోర విమాన ప్రమాదంపై మాజీ డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతి రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం



నెల్లూరు నివాస్ న్యూస్ ప్రతినిధి గుజరాత్ అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం చాలా దురదృష్టకరం అహ్మదాబాద్ లోని మేఘాని నగర్ లోని బి జె మెడికల్ కాలేజీ మెస్ పై విమానం కూలడం తో విమానం లోని ప్రయాణికుల తో పాటు మెస్ లోని దాదాపు 20 మంది మెడికోలు మరణించడం తీవ్ర దిగ్భ్రాంతి కి గురిచేసింది ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆ కుటుంబాలకు అండగా ఉండాలని, అదే విధంగా క్షతగాత్రులకి వెంటనే సరైన వైద్య సదుపాయం అందించాలని కోరుకుంటున్నాను వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆ బాధిత కుటుంబాలకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానువీరి చలపతి రావు మాజీ డీసీఎంఎస్ చైర్మన్ నెల్లూరు వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి

## గుజరాత్ లో విమాన ప్రమాద మృతుల కుటుంబాలకు సానుభూతి డాక్టర్ నూకసాని బాలాజీ యాదవ్



సింగరాయకొండ నివాస్ న్యూస్ ప్రతినిధి గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ లో జరిగిన ఘోర విమాన ప్రమాదం గురువారం నాడు ఈ సంఘటనపై వెంటనే స్పందించిన, ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మరియు ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ యాదవ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు, మా ఘనీ నగర్ లోని వైద్య కళాశాల భవనంపై విమానం కుప్పకూలిన ఘటనపై ఆయన స్పందించారు, వారి కుటుంబ సభ్యులకు డాక్టర్ నూకసాని బాలాజీ యాదవ్ ఆయన ప్రగాఢ సానుభూతిని తెలిపారు, విమానంలో ప్రయాణికులు మృతి చెందటం ఆయన విచారం వ్యక్తం చేశారు, పలువురు వైద్య విద్యార్థులు మరణించడం అత్యంత బాధాకరమని ఈ ఘటన చాలా దురదృష్టమని ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మరియు తెలుగుదేశం పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నూక సాని బాలాజీ యాదవ్ విచారం వ్యక్తం చేశారు మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుని ఆయన ప్రార్థిస్తున్నారని వారి కుటుంబాలను ఆయా ప్రభుత్వం వారు వెంటనే స్పందించి ఎక్స్గ్రేషియా ప్రకటించి మృతుల కుటుంబాల్లో ఆదుకోవాలని ప్రకాశం జిల్లా టిడిపి జిల్లా అధ్యక్షుడు మరియు ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ యాదవ్ గుజరాత్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు

## గుజరాత్ ఘోర విమాన ప్రమాదంపై మాజీ మంత్రి నల్లపరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం



నెల్లూరు నివాస్ న్యూస్ ప్రతినిధి గుజరాత్ అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం చాలా దురదృష్టకరం అహ్మదాబాద్ లోని మేఘాని నగర్ లోని బి జె మెడికల్ కాలేజీ మెస్ పై విమానం కూలడం తో విమానం లోని ప్రయాణికుల తో పాటు మెస్ లోని దాదాపు 20 మంది మెడికోలు మరణించడం తీవ్ర దిగ్భ్రాంతి కి గురిచేసింది ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆ కుటుంబాలకు అండగా ఉండాలని, అదే విధంగా క్షతగాత్రులకి వెంటనే సరైన వైద్య సదుపాయం అందించాలని కోరుకుంటున్నానువారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆ బాధిత కుటుంబాలకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానునల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి మాజీ మంత్రివర్యులు, కోవూరు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు

## గుంటూరు జీజీహెచ్‌కు కృష్ణంరాజు తరలింపు

గుంటూరు:నివాస్ న్యూస్ ప్రతినిధి :సాక్షి టీవీ ఛానల్‌లో రాజధాని మహిళలపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసిన జర్నలిస్టు కృష్ణంరాజును వైద్య పరీక్షల నిమిత్తం గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. అనంతరం మంగళగిరి కోర్టులో కష్ణంరాజును హాజరుపరచనున్నారు. విశాఖపట్నం సమీపంలోని తగరపువలస వద్ద బుధవారం ఆయన్ను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అమరావతి ఐకాస దళిత నాయకురాలు కంభంపాటి శిరీష ఇచ్చిన ఫిర్యాదుపై తుళ్లూరులో నమోదైన కేసులో కృరష్ణంరాజే ప్రధాన నిందితుడు (ఏ1). ఇదే కేసులో రెండో నిందితుడైన (ఏ2) సాక్షి టీవీ పాత్రికేయుడు కొమ్మినేని శ్రీనివాసరావును ఇప్పటికే పోలీసులు అరెస్టు చేశారు.

## ఆవుదూడ ను ఢీ కొట్టిన ట్రాక్టర్



కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి కావలి ఎంపీ రోడ్డు నందు న్యూ సామ్ అండ్ రామ్ ఎలక్ట్రికల్స్ షాప్ ఎదురుగా ఒక ఆవుదూడని ట్రాక్టర్ కొట్టడం,ఆ ఆవుదూడ అక్కడక్కడ చనిపోయింది,అక్కడే ఆవు కూడా ఉంది, ఆవు దూడ చుట్టుతిరుగుతూ తల్లిఆవు తల్లడిల్లింది, ఆ ఆవు యజమానులు ఎవరు అనేది తెలియక గోసంరక్షకులు అధికారులుకి తెలియ పరిచారు.ఆవు యజమాని వచ్చిదాన్ని తీసుకెళ్లాల్సిందిగా కోరుచున్నారు. ఆవులను రోడ్లపై వదిలివేయడం యజమానులుకు అలవాటయింది, ఆవుల వలన ప్రజలకు కూడా చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. పలుదపాలుగా యాక్సిడెంట్లు కూడా జరిగినాయి, అధికారులకు తెలిపిన చూస్తూ చోద్యం చూడడం తప్ప యజమానులను పిలిపించి వారికి తగుచుచనలు ఇచ్చి రోడ్లపైకి రాకుండా చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## భార్యపై పెట్రోల్ పోసి నిప్పంటించిన హత్య కేసులోని నిందితుడిని అరెస్టు చేసిన బాపట్ల రూరల్ పోలీసులు..



బాపట్ల నివాస్ న్యూస్ ప్రతినిధి బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్లో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ..మృతురాలు దూసరి సుభాషిణి ఫిర్యాది గుజ్జర్లపూడి మెరిమ్మ యొక్క ప్రథమ కుమార్తె అయి ఉండి, ఆమె వివాహము ముద్దాయి అయిన దూసరి హరీష్ దాసు తో షుమారు 12 సంవత్సరముల క్రితము వివాహము అయి ఉండి వారికి ఇద్దరు పిల్లలు తారక్, 10 సంవత్సరములు, సాత్విక్, 8 సంవత్సరములు అయి ఉండి, ముద్దాయి దూసరి హరీష్ దాసు ఆటో డ్రైవర్ గా, మృతురాలు దూసరి సుభాషిణి కూలీ పనులకు వెళుతూ చెరువు గ్రామములోని ఆనంద్ నగర్ కాలనీ లో జీవనము సాగించుచున్నారు. మృతురాలి పేరు మీద ఇటీవల రేషన్ షాప్ డీలర్ షిప్ వచ్చినది. ముద్దాయి దూసరి హరీష్ దాసు చాలా కాలము నుండి మృతురాలిని మానసికంగా, శారీరకంగా హింసిస్తూ ఉండేవాడు, ఆ విషయములను మృతురాలు వారి తల్లి వాళ్లకి చెప్పకుండా భరించేది. ఇలా ఉండగా, తేదీ 08.06.2025 రాత్రి సుమారు 7 గంటల సమయములో మృతురాలు ఎవరితోనో ఫోన్ మాట్లాడుతున్నదని ఆమె ఇంటి చుట్టుపక్కల వాళ్ళు గ్రామములో చెడుగా చెపుతున్నారని, ఆ విషయము ముద్దాయి కి తెలిసి మృతురాలిని అనుమానించి, వాళ్ళ అమ్మ, అత్త వాళ్ళని పిలిచి గొడవ చేయడము అయినది. మరలా మరుసటి రోజు అనగా తేదీ 09.06.2025 న ఉదయం ముద్దాయి మరలా మృతురాలితో గొడవ పడి, ముద్దాయికి తన భార్య ఎవరితోనో మాట్లాడుతుందనే అనుమానము పెనుభూతమై, విచక్షణ కోల్పోయి, మృగంగా మారి, ఎలా అయినా సరే, తన భార్య బ్రతికి ఉండటానికి వీలు లేదని, ఆమె ను చంపడానికి నిర్ణయించుకొని, మధ్యాహ్నం సుమారు 12.00 గంటల ప్రాంతములో ఇంటిలో ఎవరూ లేనిది చూసి, ఇంటి వద్ద నుండి మోటార్ సైకిల్ వేసుకొని బయటకి వెళ్లి, మధ్యాహ్నం షుమారు 12.30 గంటల ప్రాంతములో 2 లీటర్ల బాటిల్ లో పెట్రోల్ తీసుకొని ఇంటికి వెళ్లి మంచము పై పడుకొని ఉన్న తన భార్యపై పెట్రోల్ పోసి నిప్పు అంటించాడు. మృతురాలు కేకలు వేసుకుంటూ బయటకు పరిగెత్తుకొచ్చిపడిపోయినది. అది చూసి వాళ్ళ ఇంటి పక్కన నివాసముండే కొప్పుల సుధారాణి మృతురాలి వద్ద కు వెళ్లి మృతురాలి మంటలను గోతముతో ఆర్ప పోగా ముద్దాయి కొప్పుల సుధా రాణి ని తనని కూడా తగలబెడతానని బెదిరించినాడు. అంతలో మృతురాలి కేకలు విని చుట్టుపక్కల వాళ్ళు రావడం చూసి ముద్దాయి అక్కడ నుంచి మోటార్ సైకిల్ వేసుకొని పారిపోయినాడు, మృతురాలి వంటిపై మంటలను గోతముతో ఆర్పి, తదుపరి 108 అంబులెన్సు లో బాపట్ల గవర్నమెంట్ ఆసుపత్రికి తీసుకెళ్ళినారు. అక్కడ నుండి మెరుగైన వైద్యము కోసము గుంటూరు గవర్నమెంట్ ఆసుపత్రికి తీసుకెళుతుండగా మార్గమధ్యములో తేదీ 09.06.2025 సాయంత్రము షుమారు 5 గంటల సమయములో మృతురాలు చనిపోయినది. బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్ హత్య గురించి తెలుసుకుని వెంటనే. హత్య కేసును త్వరితగతిన ఛేదించుట కొరకు ఎస్పీ బాపట్ల డిఎస్పీ జి రామాంజనేయులు, బాపట్ల రూరల్ సి.ఐ కే శ్రీనివాస రావు, ఎస్.ఐ శ్రీనివాసులు మరియు 8 మంది పోలీస్ సిబ్బందిలతో బృందంను ఏర్పాటు చేసినారు. ఎస్పీ ఆదేశాల మేరకు బాపట్ల డిఎస్పీ పర్యవేక్షణలో యువతి హత్య కేసు దర్యాప్తు సాగించిన బాపట్ల రూరల్ సీఐ కే .శ్రీనివాస రావు మృతురాలు కుటుంబ సభ్యులు, ఇతర సాక్షులు చెప్పిన సమాచారం ఆధారంగా, నేర స్థలమును పరిశీలించి, భౌతిక సాక్ష్యాధారాలను పరిగణలోకి తీసుకొని, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి జూన్ 11 వ తేదిన సాయంత్రం 5.30 గంటలకు మధ్యవర్తుల సమక్షంలో నిందితుడిని బాపట్ల టౌన్ లోని కమ్మ కళ్యాణ మండపం వద్ద బాపట్ల రూరల్ సీఐ కే శ్రీనివాస రావు వారి సిబ్బంది సహాయం తో అరెస్టు చేసినారు కేసు దర్యాప్తు వేగవంతంగా నిర్వహించి భౌతిక సాక్ష్యాధారాలను, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి సేకరించిన ఒకదానికొకటి క్రోడీకరించుకొని సంబంధిత న్యాయస్థానంలో ముద్దాయిపై చార్జి షీట్ దాఖలు చేసి న్యాయస్థానంలో ముద్దాయికి కఠిన మైన శిక్ష పడే విధంగా చర్యలు తీసుకుంటామని డిఎస్పీ జి రామాంజనేయులు తెలిపారు. కేసు ఛేదనలో విశిష్ట కృషి చేసిన బాపట్ల, డిఎస్పీ జి రామాంజనేయులు , బాపట్ల రూరల్ సిఐ కే శ్రీనివాస రావు, ఎస్.ఐ శ్రీనివాసులు, బాపట్ల రూరల్ స్టాఫ్ అందరినీ ఎస్పీ గారు అభినందించినారు.

## మక్తల్ లో 167. జాతీయ రహదారిపై తెల్లవారుజామున లారీని ఢీకొన్న బస్సు.

నివాస్ న్యూస్ ప్రతినిధి 167 జాతీయ రహదారి పై జరిగిన రోడ్డు ప్రమాదాన్ని పరిశీలించిన: జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్.మక్తల్ మండలం బొందలకుంట గ్రామ స్టేజి వద్ద తెల్లవారుజామున 167 జాతీయ రహదారి పై ఆగి ఉన్న లారీని వెనుక నుండి వోల్వో బస్సు ఢీకొనడం వల్ల అందులో ఉన్న 18 మందికి గాయాలు అయినందున జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ సంఘటన స్థలానికి వెళ్లి రోడ్డు ప్రమాదం జరిగిన విధానాన్ని పరిశీలించి క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు తెలిపారు. సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదం జరిగిన వోల్వ బస్సు కర్ణాటకలోని శివమొగ్గ నుండి హైదరాబాద్ వెళ్తుండగా మక్తల్ మండలం బొందలకుంట గ్రామ స్టేజ్ దగ్గర లారీ రిపేరు నిమిత్తం ఆగి ఉన్నందున హైవే పెట్రోలింగ్ పోలీసులు లారీని గమనించి అక్కడ కోన్స్ అడ్డుగా ఏర్పాటు చేయడం జరిగిందని అయినా



బస్సు డ్రైవర్ వేగంగా, నిర్లక్ష్యం వల్ల మరియు వర్షం పడినందున రోడ్డు ప్రమాదం జరిగిందని తెలిపారు. జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులతో రివ్యూ మీటింగ్స్ నిర్వహించి ఎక్కడెక్కడ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించి అక్కడ సైన్ బోర్డ్స్, డంబుల్ ట్రిప్స్, స్పీడ్ బ్రేకర్లు, రేడియం స్టిక్కర్లు వేయించడం జరుగుతుందని మరియు పోలీస్ శాఖ తరఫున బారికేడ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలకు రోడు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలుకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అయినా అనుకోకుండా అక్కడ కూడా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని పూర్తి స్థాయిలో నివారించడానికి తగిన చర్యలు తీసుకుంటామని ప్రధాన రహదారిపై వాహనాలు నిల్పకుండా హైవే పెట్రోలింగ్ పోలీసులు మరియు లోకల్ పోలీసులు నిరంతరం హైవే పై పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉంటారని వాహనదారులు సాధ్యమైనంతవరకు రోడ్డు ప్రక్కల ఉన్న ఖాళీ స్థలంలో వాహనాలన్నీ నిల్పాలని కోరారు. అనుకోకుండా వాహనాల రిపేరు ఏర్పడిన రోడ్డుపై తగిన సూచికలను ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలు నివారించాలని అధికారులకు తెలియజేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఎస్పీ తో పాటు మక్తల్ సీఐ రాంలాల్, ఎస్ ఐ భాగ్యలక్ష్మి రెడ్డి ఉన్నారు.

## మాజీ జెడ్ పి చైర్మన్ కుసుమ జగదీష్ కి నివాళులర్పించిన మాజీ ఎంపీటీసి

ములుగు నివాస్ న్యూస్ జూన్ 12 ములుగు జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ కి నివాళులు అర్పించిన ములుగు జిల్లా మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పోరిక విజయ్ రామ్ నాయక్, ఈరోజు జెడి మల్లంపల్లి మండల కేంద్రంలో ములుగు జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా కుసుమ జగదీష్ కుటుంబ సభ్యుల సమేతంగా వారి సమాధికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది, ఈ సందర్భంగా ములుగు జిల్లాకు వారు చేసిన సేవలు మరియు ఆనాడు టిఆర్ఎస్ పార్టీ పటిష్టంగా ఉ ఒడడానికి కారణమైన కుసుమ జగదీష్ సేవలు మర్చిపోలేనివి ఈ రోజు




మల్లంపల్లికి జెడి మండలం నామకరణా నికి బిఆర్ఎస్ పార్టీ కృషి ఎంతో ఉంది అని ములుగు జిల్లా మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పోరిక విజయ్ రామ్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు పిఎసిఎస్ డైరెక్టర్ బైకని సాగర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 2025 రేపే తెలంగాణ ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 12

తెలంగాణ ఇంటర్ సప్లిమెంటరీ 2025 ఫలితాలు జూన్ 13వ తేదీ రేపు విడుదల కానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా మే 22 నుంచి 29 వరకు జరిగిన ఈ పరీక్షల ఫలితాలను https://results.cgg.gov.in/ ద్వారా తెలుసుకోవచ్చు. మార్కుల మెమో డౌన్‌లోడ్ చేసి భద్రపర్చుకోవచ్చు. తెలంగాణ ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరం సప్లిమెంటరీ, బెటర్‌మెంట్ పరీక్షలు మే 22 నుంచి 29 వరకు జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 4.12 లక్షల మంది పరీక్షలకు హాజరయ్యారు. మే 30 నుంచి ప్రశ్నాపత్రాల వాల్యుయేషన్ ప్రారంభించగా ఇటీవలే ఆ ప్రక్రియ పూర్తయింది. సప్లిమెంటరీ పరీక్షలు రాసిన విద్యార్థులు తమ ఫలితాలను https://results.cgg.gov.in/ ద్వారా చెక్ చేసుకోవచ్చు. మార్కుల మెమో డౌన్‌లోడ్ చేసి సేవ్ చేసుకోవచ్చు. ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాల కోసం ముందుగా https://results.cgg.gov.in/ ఓపెన్ చేయాలి. ఇప్పుడు హోం పేజీలో కన్పించే టీఎస్ ఇంటర్ రిజల్ట్స్ 2025 క్లిక్ చేయాలి. మీ హాల్ టికెట్ నెంబర్,



పుట్టిన తేదీ ఎంటర్ చేసి సబ్‌మిట్ చేస్తే చాలు మీ ఫలితాలు ప్రత్యక్షమౌతాయి. ప్రింట్ అవుట్ తీసుకుని భద్రపర్చుకోవచ్చు. వాస్తవానికి తెలంగాణ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలపై అధికారికంగా తేదీ ప్రకటించలేదు. కానీ జూన్ 13 లేదా 14 విడుదల కావచ్చని గతంలో బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ అధికారులు తెలిపారు. అయితే ఇప్పుడు వాల్యుయేషన్ ప్రక్రియ పూర్తవడంతో రేపు జూన్ 13న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

## విద్యార్థులకు స్వాగతం పలికిన అసౌకర్యాలు..

నివాస్ న్యూస్ ప్రతినిధి

అశ్వారావుపేట : ఈ ఏడాది విద్యాసంవత్సరం గురువారం ప్రారంభం అయింది.గతేడాది లో కొన్ని అసౌకర్యాలే ఈ ఏడాది సైతం పలు పాఠశాలల్లో విద్యార్థులకు స్వాగతం పలికాయి.

అమ్మ ఆదర్శ పాఠశాలలు గుర్తించి పనులు ప్రారంభించి నప్పటికీ పలు పాఠశాలలు పూర్వ వాతావరణంలోనే కొత్త ఏడాదిలో నూ తెరుచుకున్నాయి.ఎన్నో పాఠశాలల్లో మంచినీటి ట్యాంక్ లు రంగురంగుల బొమ్మలతో అలంకార ప్రాయంగా దర్శనం ఇస్తున్నాయి.కొన్ని పాఠశాలల్లో అభివృద్ధి పనులు పూర్తి కాకపోవడంతో ఉసూరు మంటున్నాయి. ఎంఈఓ ప్రసాద్ తెలిపిన వివరాలు ప్రకారం మండలంలో పాఠశాల విద్యాశాఖ ఆద్వర్యంలో స్థానిక సంస్థల పాఠశాలలు మొత్తం 64 పాఠశాలలు ఉన్నాయి.

ఇందులో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు 45,మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు 13,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 6 ఉన్నవి.

నవతెలంగాణ పరిశీలన తో తేలింది ఏమిటంటే

ప్రభుత్వ పాఠశాలలో ప్రధాన సమస్య త్రాగునీటి సమస్య.అయితే ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మండలంలో అన్ని పాఠశాలలకు శుద్ధి చేసిన త్రాగు నీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాలలు పునఃప్రారంభం నాటికే సిద్ధం చేసారు. అన్ని పాఠశాలలను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పారిశుధ్యం మెరుగుపరిచారు.పరిసరాలు శుభ్రం చేసారు.పాఠశాల ప్రారంభం అయిన మొదటి రోజే గురువారం మే హాజరైన పిల్లలందరికీ పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసారు. ఈ పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ లాంచనంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు.పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్స్ కూడా సిద్ధంగా ఉన్నాయి. ఇప్పటికే ఒక జత యూనిఫామ్ సిద్ధంగా ఉంది. మండలంలో తరగతి గదుల కొరత వెంటాడుతుంది.పండు వారి గూడెం పాఠశాలకు ఈ కొరత దీర్ఘకాల సమస్యగా వెంటాడుతుంది.

గత ఏడాది నుండి మెరుగు దొడ్ల క్లీనింగ్ కోసం ప్రత్యేకంగా పారిశుధ్యం కార్మికులను ఏర్పాటు చేశారు.వారినే నేడు స్వచ్ఛ మిత్ర లు గా నామకరణం చేసారు.అదేవిధంగా మరుగు దొడ్ల మరమ్మత్తులు తో పాటు వాటికి తలుపులు ఏర్పాటు చేయించడం వంటి పనులు అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా చేయించారు. మండలంలో 13 పాఠశాలల్లో కిచెన్ షెడ్లు లేవు

వాటి ప్రతిపాదనలు పంపారు.కలెక్టర్ రితేష్ వి.పాటిల్ కూ వాటి వివరాలు తో కూడిన నివేదిక పంపారు. మండలంలో మొత్తం పది పాఠశాలలకు ప్రహరీ గోడ సౌకర్యం లేదు.మరో ఆరు పాఠశాలలకు పాక్షికంగా ప్రహరీ గోడ ఉంది.మిగతా పాఠశాలలకు ప్రహరీ గోడ మరియు కిచెన్ షెడ్లు ఉన్నాయి.

# మంత్రులకు జిల్లా ఇన్ చార్జ్ బాధ్యతలు మెదక్ జిల్లా ఇంచార్జ్‌గా మంత్రి వివేక్

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 12

హైదరాబాద్ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల కేబినెట్ విస్తరించిన సీఎం రేవంత్ రెడ్డి.. తాజాగా మంత్రులకు జిల్లా ఇంచార్జ్ బాధ్యతలు కేటాయించారు. కొత్తగా మంత్రి బాధ్యతలు చేపట్టిన ముగ్గురికి జిల్లా ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించడంతో పాటు కొందరు పాత మంత్రుల జిల్లాల్లో మార్పులు చేర్పులు చేశారు. ఈ మేరకు గురువారం (జూన్ 12) సీఎస్ రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవలే అమాత్య బాధ్యతలు స్వీకరించిన మంత్రి గడ్డం వివేక్?ను మెదక్ జిల్లా ఇంచార్జ్?గా నియమించారు. దామోదర రాజనర్సింహ్ మహబూబ్ నగర్, శ్రీధర్ బాబు రంగారెడ్డి, పొన్నం ప్రభాకర్ హైదరాబాద్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వరంగల్, సీతక్క నిజామాబాద్, జూపల్లి కృష్ణారావు ఆదిలాబాద్, తుమ్మల నాగేశ్వర్ రావు కరీంనగర్, వాకిటి శ్రీహరి ఖమ్మం, అడ్లూరి లక్ష్మణ్?కు నల్గొండ జిల్లా ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించారు. గతంలో సీతక్క ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్?గా ఉండగా.. ఆమెను ఇప్పుడు నిజామాబాద్?కు మార్చారు. నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రిగా ఉన్న జూపల్లి కృష్ణారావును ఆదిలాబాద్ ఇంచార్జ్ అపాయింట్ చేశారు. ప్రస్తుతం కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దగ్గర ఉన్న ఖమ్మం జిల్లా ఇంచార్జ్ బాధ్యతలను ఇటీవల మంత్రిగా బాధ్యతలు తీసుకున్న వాకిటి శ్రీహరికి కేటాయించారు. నల్లగొండ జిల్లా ఇంచార్జ్?గా ఉన్న తుమ్మల నాగేశ్వర్ రావును కరీంనగర్?కు




ట్రాన్స్?ఫర్ చేసి.. నల్లగొండ జిల్లా ఇంచార్జ్ బాధ్యతలు అడ్లూరి లక్ష్మణ్?కు అప్పగించారు. మెదక్ జిల్లా ఇంచార్జ్ బాధ్యతల నుంచి మంత్రి సురేఖను తప్పించి.. ఎమ్మెల్యే వివేక్?కు అప్పగించారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ వద్ద ఏ జిల్లా బాధ్యతలు లేవు.

# విమాన ప్రమాదంభారీ ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన టాటా గ్రూప్!

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 12

యావత్ దేశం ఉలిక్కిపడేలా ఘోర విమాన ప్రమాదం చోటు చేసుకుంది. గురువారం మధ్యాహ్నం అహ్మదాబాద్లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఎయిర్ ఇండియా బోయింగ్ 787 డ్రీమ్లర్ విమానం కుప్పకూలిపోయింది. లండన్కు వెళ్తున్న విమానం నగరంలోని మేఘాని ప్రాంతంలోని ఓ మెడికల్ కాలేజీ హాస్టల్పై కూలిపోయింది. ఆ సమయంలో భారీ పేలుడు సంభవించింది. గాల్లోకి భారీ ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డి జి సి ఏ) ప్రకారం.. విమానంలో 241 మంది ఉన్నారు. అందులో 230 మంది ప్రయాణికులు, 2 పైలట్లు, 10 మంది క్యాబిన్ సిబ్బంది ఉన్నారు. విమానం కెప్టెన్ సుమీత్ సభర్వాల్, ఫస్ట్ ఆఫీసర్ క్లైవ్ కుందర్ ఆధ్వర్యంలో ఉంది. కాగా ఈ ప్రమాదంలో మరణించిన





వారికి టాటా గ్రూప్ భారీ ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. కోటి పరిహారం ఇవ్వనున్నట్లు టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ ప్రకటించారు. అలాగే విమాన ప్రమాద సమయంలో దెబ్బ తిన్న మెడికల్ కాలేజీ బిల్డింగ్ ను కూడా పునర్నిర్మిస్తామని కూడా తెలిపారు.

# విమాన ప్రమాదం బాధిత కుటుంబాలకు సుప్రీం న్యాయవాది సంతాపం..!

**"ఉగ్రవాదుల ప్రమేయముంటే విచారణ జరిపి నిజాలు బయటకు చెప్పాలి" పిట్టా శ్రీనివాసరెడ్డి**

**ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులకు లేఖల ద్వారా విజ్ఞప్తి**

నివాస్ న్యూస్ హైదరాబాద్ ప్రతినిధి జూన్ 12:

విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన బాధితుల కుటుంబాలకు తన గాఢ సానుభూతి, తీవ్ర సంతాపం తెలియజేస్తున్నానని సుప్రీం కోర్టు న్యాయవాది, బీజేపీ లీగల్ సెల్ జాతీయ నాయకులు పిట్టా శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.

శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు:

"ఈ ప్రమాదం కేవలం సాంకేతిక లోపమేనా..? లేక ఉగ్రవాద సంస్థల కుట్రా..? దీనిపై పూర్తి స్థాయిలో నిష్పాక్షికంగా విచారణ జరపాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే మృతుల జీవితాల వెనుక వేల కుటుంబాల బతుకులు నిలిచివున్నాయి!"

ప్రధాని సహా కేంద్ర మంత్రులకు లేఖలు:

ఈ ఘటనపై ప్రముఖ విచారణ నిపుణులతో కమిటీ ఏర్పాటు చేసి నిజాలను వెలికితీయాలని కోరుతూ, పిట్టా శ్రీనివాసరెడ్డి , కింది ప్రముఖులకు లేఖలు పంపినట్లు తెలిపారు:

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ
విమానయాన శాఖ మంత్రి కింజరాపు
రామ్ మోహన్ నాయుడు
కేంద్ర హోంమంత్రి అమిత్ షా
కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి
జి. కిషన్ రెడ్డి
బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు బండి సంజయ్ :

ప్రమాదం వెనుక కుట్రల ప్రభావం ఉంటే ఏమైపోతుంది?

"విమానం ఒకే సారిగా కుప్పకూలిపోవడం అనేది సాధారణ సంఘటన కాదు. ఉగ్రవాద సంస్థలు లేదా విదేశీ శత్రు శక్తులు ఇలాంటి కుట్రలకు పాల్పడే అవకాశాలు కూడా ఉల్లేఖించకుండా ఉండకూడదు. అందుకే విచారణ అత్యంత పటిష్టంగా, పారదర్శకంగా జరగాలి" ౦ శ్రీనివాసరెడ్డి

ప్రజాపక్షపు విజ్ఞప్తి:

బాధిత కుటుంబాలకు న్యాయం జరగాలి
ఘటన వెనుక ఉన్న సత్యం వెలుగులోకి రావాలి
దేశ భద్రతను కాపాడే విధంగా భవిష్యత్తు వ్యూహాలు



రూపొందించాలి

పట్టుదలతో పోరాటం:

"ఒక్కొక్క ప్రాణం వెనుక నలభై కుటుంబాల బాధ. నిజాలు బయటకు రాకపోతే, బాధిత కుటుంబాలకు న్యాయం దక్కదు. ఇదే సమయంలో దేశ భద్రత కూడా ప్రశ్నార్థకం అవుతుంది." ౦ పిట్టా శ్రీనివాసరెడ్డి

ప్రజలకు సందేశం:

ఈ ప్రమాదం దేశ భద్రత, ప్రజల విశ్వాసానికి మధ్య జరిగే పరీక్ష. బాధితుల విషాదం ౦ దేశానికి జాగృతి కావాలి. విచారణ జరుగుతుందో లేదో చూసే సమయం కాదు ఇప్పుడు స్పందించాల్సిన సమయం!

# న్యాయమైన పరిహారం కోసం రైతుల ఆందోళన

రెంటచింతల : నివాస్ న్యూస్ ప్రతినిధి 167 ఎడి జాతీయ రహదారికి సంబంధించి బైపాస్ రోడ్డు నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన తమకు పరిహారంలో అన్యాయం జరిగిందని బాధిత రైతులు ఆందోళన చేపట్టారు. రహదారి నిర్మాణం వద్ద గురువారం బైటాయించి పనులను అడ్డుకున్నారు. తీసుకున్న భూముల్లో నర్సరీ నిర్వాహకులకు ఏకరాకు రూ. 1.37 కోట్లు చెప్పున పరిహారం ఇచ్చారని, తమకు మాత్రం రూ. 38.20 లక్షలే ఇస్తున్నారని, ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. తామంతా చిన్న సన్నకారు రైతులమని, నష్టపరిహారాన్ని పెంచకుంటే పనులను జరగనివ్వబోమని స్పష్టం చేశారు. మార్కెట్ విలువప్రకారం ఎకరాకు రూ.రెండు కోట్లు చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. విషయం తెలిసిన ఎస్ఐ సిహెచ్.నాగార్జున పోలీసు సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. అనంతరం రైతులతో ఎస్ఐతోపాటు తహశీల్దార్ మేరీ కనకం, ఆర్ఐ పి.రామకృష్ణ జాతీయ రహదారి అధికారులు చర్చించడంతో ఆందోళన సద్దుమణిగింది. ఇదిలా ఉండగా రైతుల ఆందోళన సమయంలో ఆటుగా విజయవాడ వెళ్తున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి రైతుల ఆందోళనను గమనించి అక్కడికి వెళ్లి రైతులతో మాట్లాడి సమస్య తెలుసుకున్నారు. తహశీల్దార్‌తోనూ చర్చించారు.

# ఎమీ జాక్సన్ కొత్త డేటింగ్ పై ఆగని రూమర్లు



అందాల ఎమీ జాక్సన్ బ్రిటన్ కి చెందిన బిలియనీర్ జార్జి పనాయటౌని పెళ్లాడి ఒక బిడ్డకు జన్మనిచ్చిన సంగతి తెలిసిందే. కానీ ఇటీవల ఈ జంటకు బ్రేకప్ అయ్యిందన్న గుసగుసా వినిపిస్తోంది. అంతేకాదు గాసిప్ గర్ల్ స్టార్ ఎడ్ వెస్ట్ విక్ తో ఎమీజాక్సన్ గత కొంతకాలంగా డేటింగ్ చేస్తోందని కథనాలొస్తున్నాయి. ఇటీవలే వెస్ట్ విక్ పుట్టినరోజు వేళ ఇద్దరూ అతని కుటుంబంతో కలిసి సెలబ్రేట్ చేసుకోవడం ఇప్పుడు మరోసారి హాట్ టాపిక్ గా మారింది. ఎడ్ విక్ 35వ పుట్టినరోజు వేడుకల్లో ఎమీజాక్సన్ అతడికి ఎంతో సన్నిహితంగా కనిపించింది. ఈ వీడియోలో ఎడ్ తన పుట్టినరోజు కేక్ ను కట్ చేస్తున్నప్పుడు అమీ అతనితో పాటు నిలబడి కనిపించింది. తన ప్రియమైన వారితో కలిసి వేడుకలో ఎడ్ విక్ నవ్వులు చిందిస్తూ కనిపించాడు. ఎడ్ విక్ తన బర్త్ డే కేక్ కట్ చేసి కొవ్వొత్తులను ఊదుతూ ఈ వీడియోలో కనిపించాడు. ఎడ్- ఎమీజాక్సన్ జంట ఇటీవల రాయల్ అస్కాట్- 2022కి హాజరయ్యారు. ఈ సంవత్సరం ప్రారంభంలో స్పెయిన్ లో విహారయాత్రలో కూడా కనిపించారు. గత డిసెంబర్ లో సౌదీ అరేబియాలోని రెడ్ సీ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ లో మొదటిసారిగా ఒకరినొకరు కలుసుకున్నారు. తక్షణమే ప్రేమలో పడ్డారు. ప్రస్తుతం ఆ ఇద్దరి అనుబంధంపైనా మీడియాలో రకరకాల కథనాలు వస్తున్నాయి. అయితే దీనిపై అధికారికంగా ఆ ఇద్దరి నుంచి ఎలాంటి ప్రకటనలు రాలేదు. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. ఎమీ జాక్సన్ చివరిగా 2.0 చిత్రంలో కనిపించింది. ఇందులో రజనీకాంత్ – అక్షయ్ కుమార్ కీలక పాత్రల్లో నటించారు. ఎమీ ప్రస్తుతం యునైటెడ్ కింగ్ డమ్ లో నివాసం ఉంటోంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో .. తన కొడుకు ఆండ్రియాస్ కొంచెం పెద్దయ్యాక తిరిగి సినిమాల్లోకి రావాలనుకుంటున్నానని .. భారతదేశంలో షూటింగ్ లను మిస్సవుతున్నానని కూడా పేర్కొంది.

# నిలువెత్తు అందగత్తె అదరహో


తెలుగు ప్రేక్షకులకు ఎస్ ఎం ఎస్ సినిమా తో పరిచయం అయిన ముద్దుగుమ్మ రెజీనా. ఈ అమ్మడు తక్కువ సమయంలోనే బ్యాక్ టు బ్యాక్ చిన్నా మీడియం రేంజ్ సినిమాల్లో నటించి మంచి గుర్తింపు ను దక్కించుకుంది. హీరోయిన్ గా తెలుగు తో పాటు ఇతర భాషల్లో కూడా నటిస్తూ దాదాపు పుష్కర కాలంగా ఇండస్ట్రీలో కొనసాగుతున్న రెజీనా ఇప్పటికి కూడా పలు సినిమాల్లో నటిస్తూ ఉంది. ప్రస్తుతం ఈ అమ్మడు నటిస్తున్న పలు సినిమాలు చర్చల దశలో.. కొన్ని షూటింగ్ దశలో ఉన్నాయి. హీరోయిన్ గానే కాకుండా స్పెషల్ సాంగ్ లో కనిపించడం.. ప్రత్యేక పాత్రల్లో కనిపిస్తూ బిజీ బిజీగా ఉన్న ఈ అమ్మడు సోషల్ మీడియాలో ఫోటో షూట్స్ తో కూడా తగ్గేదే లే అన్నట్లుగా అందాల ఆరబోత చేస్తూ కుర్రకారుకు చెమటలు పట్టిస్తోంది. తాజాగా రెజీనా షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పెద్ద ఎత్తున అందాల ఆరబోత చేయకున్నా కూడా నిలువెత్తు అందం అనిపించేలా బాటమ్ యాంగిల్ ద్వారా ఈ అమ్మడి అందాల ఆరబోతకు ప్రతి ఒక్కరు ఫిదా అవుతున్నారు. థైస్ ను ఎక్స్ పోజ్ చేస్తూ కొంటగా చూస్తున్న రెజీనా అందం ను చూసి ప్రతి ఒక్కరు కూడా అదరహో అనకుండా ఉండలేరు అన్నట్లుగా కామెంట్స్ వస్తున్నాయి. ఇటీవలే మెగాస్టార్ సినిమా లో ఐటెం సాంగ్ చేసిన ఈ అమ్మడు మరిన్ని ఐటెం సాంగ్స్ ను చేసేందుకు సిద్దం అన్నట్లుగా ఉంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ తో అలరించే ముద్దుగుమ్మ రెజీనా స్టార్ హీరోలకు జోడీగా హీరోయిన్ గా నటించే అవకాశాలు మాత్రం ఇప్పటి



వరకు దక్కించుకోలేక పోయింది. ఆ ఆఫర్లు రాకపోవడంతో స్టార్ హీరోయిన్ గా మాత్రం ఈ అమ్మడు గుర్తింపు దక్కించుకోలేక పోయింది.

# వింత వ్యాధి గురించి బయటపెట్టిన హీరోయిన్

సినిమా రంగంలో నటీనటులు పైకి ఎంత స్టార్స్ హోదా తో కనిపించినా కూడా తెర వెనుక వారు కూడా అందరిలనే కొన్ని సమస్యలను తరచుగా ఎదుర్కొంటూ ఉంటారు. కొంతమందికి ఎంత డబ్బులు ఉన్నా కూడా నయం చేయలేని జబ్బులు వారిని ఇబ్బంది పెడుతూనే ఉంటాయి. అలాగే ఇటీవల ఒక హీరోయిన్ తన దీర్ఘకాలిక వ్యాధి గురించి చెప్పుకుని ఎవరు తప్పుగా అర్థం చేసుకోవద్దని ఒక వివరణ అయితే ఇచ్చింది. ఇష్క్ విష్క్' 'ఢిల్లీ బెల్లీ' సినిమాలతో బాలీవుడ్ లో గుర్తింపు పొందిన నటి షెనాజ్ ట్రెజరీ తన వ్యాధి గురించి సోషల్ మీడియాలో పేర్కొంది. ఈ 40 ఏళ్ల నటి ప్రోసోపాగ్నోసియా అనే వ్యాధితో ఇబ్బంది పడుతున్నట్లు చెప్పుకొచ్చింది. అది ఎలాంటి వ్యాధి అంటే ఎవరైనా వ్యక్తిని కొత్తగా కలిసినప్పుడు ఆ తర్వాత మళ్లీ అతన్ని గుర్తుపట్టలేనంతగా ఉంటుంది అని కొన్నిసార్లు తరచుగా కలిసే వ్యక్తిని కూడా చాలా ఈజీగా మర్చిపోతూ ఉంటాను అని ఈ బ్యూటీ తెలియజేసింది. ఇక ఈ వ్యాధి కారణంగా మనుషులను చాలాసార్లు గుర్తుపట్టలేని సమయంలో ఎదుటివారు తనకు పొగరు అని అనుకున్నారు అని కొన్నిసార్లు అయితే మొహం మీదే ఆ విషయాన్ని కూడా చెప్పినట్లుగా తెలియజేసింది. కానీ నా పరిస్థితి గురించి వారికి వివరణ ఇచ్చేవరకు అర్థమయ్యేది కాదని ఈ విషయంలో కొన్నిసార్లు నేను మానసికంగా ఆందోళన కూడా చెందానని షెనాజ్ ట్రెజరీ పేర్కొంది. మొదట నేను ఇలా ఎందుకు జరుగుతుంది అని వైద్యులను అడిగినప్పుడు



కొన్ని పరీక్షలు చేసిన అనంతరం వ్యాధి గురించి బయటపడినట్లుగా ఈ బ్యూటీ తెలియజేసింది. మెదడుకు సంబంధించిన ఈ వ్యాధి కొంతమంది ముఖాలను గుర్తుపట్టలేని విధంగా చేస్తుందని అయితే వారి హెయిర్ స్టైల్ చూసి గుర్తు పట్టే విధంగా మాత్రం అవకాశం ఉంటుంది అని వివరణ ఇచ్చింది. అయితే నెక్స్ట్ టైం వచ్చినప్పుడు ఆ వ్యక్తి తన హెయిర్ స్టైల్ మార్చుకుంటే మాత్రం మళ్ళీ మర్చిపోతాను అని కూడా షెనాజ్ ట్రెజరీ తెలియజేసింది.

## నివాస్ సినిమా న్యూస్

# స్విమ్మింగ్ లో షామా సోయగాలు



దాదాపుగా పాతిక సంవత్సరాల క్రితం ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ షామా సికిందర్. హీరోయిన్ గా చేసిన ప్రయత్నాలు విఫలం అవ్వడం తో బుల్లితెరపై కూడా తన అదృష్టం ను పరీక్షించుకుంది. 2003 సంవత్సరంలో యే మేరీ లైఫ్ హై తో సోనీ టీవీ ద్వారా బుల్లి తెర ప్రేక్షకులకు చేరువ అయిన ఈ అమ్మడు తక్కువ సమయంలోనే మంచి పాపులారిటీని దక్కించుకున్నాడు. సోనీ టీవీలో ప్రసారం అయిన ఎన్నో షోలు మరియు సీరియల్స్ లో మెప్పించిన ముద్దుగుమ్మ షామా సికిందర్ ఆకట్టుకునే అందం తో పాటు నటన విషయంలో కూడా విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది. నటిగానే కాకుండా మోడల్ గా కూడా సుధీర్ఘమైన కెరీర్ ను కొనసాగించిన ఈ అమ్మడు ముందు ముందు మరింతగా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధం అన్నట్లుగా ఉంది. నాలుగు పదుల వయసులో పడ్డా కూడా షామా సికిందర్ అందాల ఆరబోత ఏమాత్రం తగ్గలేదు. పై పెచ్చు ఈమద్య కాలంలో ఈ అమ్మడి సోషల్ మీడియా ఫోటోలు కుర్రకారులో సైతం హీట్ ను పెంచుతున్నారు. పాతికేళ్ల ముద్దుగుమ్మకు ఏమాత్రం తగ్గకుండా కళ్లు పెద్దవి చేసి మరీ చూసే విధంగా ఈ అమ్మడి అందాల ఆరబోత ఉందంటూ కామెంట్స్ వస్తున్నాయి. తాజాగా స్విమ్మింగ్ పూల్ లో పింక్ బికినీ లో క్లీవేజ్ షో చేస్తూ మతులు పోగొట్టే విధంగా అందాల ప్రదర్శణ చేసిన ఈ అమ్మడి ఫోటోలు వైరల్ అవుతున్నాయి. చాలా రోజులుగా ఈ అమ్మడి హాట్ ఫోటోలు రెగ్యులర్ గా సోషల్ మీడియాలో సందడి చేస్తున్నాయి.